VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శుక్రవారం 07.08.2026

సంపుటి : 09 సంచిక : 59 , పెజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH www.velthuru.com



## కాంగ్రెస్-బీఆర్ఎస్ కుమ్మక్కుతో తెలంగాణ దోపిడీ..

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- మూసీ, యంగ్ ఇండియా స్కూళ్ల పేరుతో వేల కోట్ల అవినీతి
- బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన అధికారులకే కీలక పోస్టులు

# నకిలీ ఫైర్ ఎన్ఓసీల కలకలం




- మరో 48 కాలేజీల జాబితా పోలీసులకు అందజేసిన హైడ్రా
- ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్ఓసీల వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం
- మరో 48 కాలేజీల వివరాలను పోలీసులకు హైడ్రా అధికారులు
- ఇప్పటివరకు 56 కాలేజీలు నకిలీ ఎన్ఓసీలు సమర్పించినట్లు గుర్తింపు
- మరో 176 కాలేజీల ధ్రువపత్రాలపై విచారణ కొనసాగిస్తున్న అధికారులు
- ఫైర్, హైడ్రా, జీహెచ్ఎంసీ మాజీ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు అనుమానం
- కాలేజీ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

ఇంటర్ కాలేజీల్లో నకిలీ ఫైర్ ఎన్ఓసీలు సమర్పించిన వ్యవహారంపై పోలీసుల దర్యాప్తు మరింత వేగం అందుకుంది. ఈ కేసులో మరో 48 కాలేజీల వివరాలను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. ఇప్పటికే 56 కాలేజీలు నకిలీ ఫైర్ ఎన్ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన అధికారులు, మరో 176 కాలేజీలకు సంబంధించిన పత్రాలను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.విచారణలో ఒకే నమూనాలో నకిలీ ఫైర్ ఎన్ఓసీలు రూపొందించినట్లు అధికారులు గుర్తించారు. ఐదు అంతస్తుల లోపు భవనాలకు అవసరమైన ఫైర్ ఎన్ఓసీలను హైడ్రా ఆఫ్‌లైన్ విధానంలో జారీ చేస్తున్న నేపథ్యంలో, ఆ ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ కొన్ని కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.దర్యాప్తులో మరో కీలక విషయం కూడా వెలుగులోకి వచ్చింది.

# ప్రధాని విదేశీ టూర్ల ఖర్చు రూ.550 కోట్లు ఖర్చు

- ఐదేళ్ల వివరాలు వెల్లడించిన కేంద్రం
- 2021 నుంచి విదేశీ పర్యటనలకు రూ.550 కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు కేంద్రం వెల్లడి
- 2025లో 23 దేశాల పర్యటనలకు రూ.187 కోట్లు వ్యయం అయినట్లు స్పష్టీకరణ
- 2026లో ఇప్పటివరకు విదేశీ పర్యటనలపై రూ.74.58 కోట్లు ఖర్చు
- రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ లిఖితపూర్వక సమాధానం
- విదేశీ పర్యటనలతో ద్వైపాక్షిక సంబంధాలు, పెట్టుబడులు పెరిగాయి
- 2021-2025 మధ్య ఒప్పందాల ద్వారా 381 బిలియన్ డాలర్ల పెట్టుబడులు



- దేశ ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలకే విదేశీ పర్యటనలు

**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 6:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై 2021 నుంచి ఇప్పటివరకు రూ.550 కోట్లకుపైగా ఖర్చు అయినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా లిఖిత పూర్వక సమాధానం ఇస్తూ ఈ వివరాలను వెల్లడించారు. విదేశీ పర్యటనలు ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ భాగస్వామ్యాల విస్తరణకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

## కాంట్రాక్టర్లకు అండగా ఉంటాం



- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ
- కాంట్రాక్టర్ శ్రీనివాస్ కుటుంబానికి భరోసా!
- చిన్న కాంట్రాక్టర్లు ఎవరూ అధైర్యపడొద్దని విజ్ఞప్తి
- పెండింగ్ బిల్లుల చెల్లింపునకు తక్షణ చర్యలు
- మైనింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

11

## 20 నెలల్లో 150 జీసీసీలు.. 1.5 లక్షల ఉద్యోగాలు

**జేఎల్ఎల్ జీసీసీ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

గత 20 నెలల కాలంలో తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 150 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ద్వారా 1.5 లక్షల మందికి ఉపాధి లభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ▶ మిగతా 2లో

## గోపాలపురం పాఠశాలకు సీఎం అండ..



- కొత్త తరగతి గదులకు రూ.25 లక్షలు మంజూరు
- ఖమ్మం జిల్లాలోని గోపాలపురం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కొత్త తరగతి గదుల నిర్మాణానికి రూ.25 లక్షలు విడుదల

2

## హరీశ్‌రావు క్షుద్ర పూజలపై స్పందించాలి



- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు
- ఆలయ సందర్శనపై సమాధానం చెప్పాలని డిమాండ్
- రాజకీయ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని వెల్లడి






## తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్



- ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డులు, పింఛన్ల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ
- సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

## సమగ్ర తెలంగాణ మోటార్ వాహన అగ్రిగేటర్ పాలసీ రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు

- ప్రయాణికుల భద్రత, డ్రైవర్ల సంక్షేమం, పారదర్శక సేవలే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06, 2026:**


తెలంగాణ రాష్ట్రంలో యాప్ ఆధారిత అగ్రిగేటర్ రవాణా సేవలను మరింత సురక్షితంగా, పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా మరియు ప్రయాణికులకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర తెలంగాణ మోటార్ వాహన అగ్రిగేటర్ పాలసీ రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ పాలసీ రూపకల్పన కోసం సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కమిటీ ఇప్పటికే అగ్రిగేటర్ సంస్థలు,



డ్రైవర్లు, వాహన యజమానులు, ప్రయాణికుల ప్రతినిధులు, రవాణా ఆపరేటర్లు, సాంకేతిక నిపుణులు, ప్రభుత్వ శాఖలు తదితర భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలను సేకరించిందన్నారు.

# నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల కలకలం

(మొదటి పేజీ తరువాయి)




హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలు తయారు చేసి వాటిని ఇంటర్ బోర్డుకు సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రక్రియలో ఒక్కో కాలేజీ యాజమాన్యం రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చు చేసినట్లు ప్రాథమిక సమాచారం లభించింది.జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఫైర్ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్‌ల సంతకాలను కూడా ఫోర్జరీ చేసినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. ఈ నకిలీ ధ్రువపత్రాల తయారీలో ఒక వ్యవస్థీకృత నెట్వర్క్ పనిచేసి ఉండొచ్చనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఆయా కాలేజీల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. హైడ్రా నివేదికతో పాటు పోలీసుల దర్యాప్తులో సేకరించిన ఆధారాల ఆధారంగా సంబంధిత కాలేజీ యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం.

# సమగ్ర తెలంగాణ మోటార్ వాహన అగ్రిగేటర్ పాలసీ...

(మొదటి పేజీ తరువాయి)



కమిటీ ప్రధానంగా ప్రయాణికుల భద్రత, డ్రైవర్ల సంక్షేమం, వాహనాల ఫిట్‌నెస్, పర్మిట్, బీమా, భద్రతా ప్రమాణాలు, అగ్రిగేటర్ల రిజిస్ట్రేషన్, అనుమతులు, నియంత్రణ వ్యవస్థ, డిజిటల్ మానిటరింగ్, ఛార్జీలలో పారదర్శకత, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, మహిళా ప్రయాణికులు, మహిళా డ్రైవర్ల భద్రత, వాహనాల పర్యవేక్షణ, ప్రభుత్వ శాఖలతో డేటా సమన్వయం, అలాగే ఎలక్ట్రిక్ మరియు పర్యావరణహిత వాహనాల ప్రోత్సాహం వంటి కీలక అంశాలను పరిశీలించిందని మంత్రి వివరించారు.ప్రయాణికుల భద్రత, డ్రైవర్ల సంక్షేమం, చట్టబద్ధమైన సేవలు, సాంకేతికత వినియోగం, పర్యావరణ పరిరక్షణ మరియు వ్యాపార సౌలభ్యం మధ్య సమతుల్యత సాధించేలా ఈ పాలసీ రూపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.ప్రస్తుతం కమిటీ తన సిఫారసులను తుది రూపంలో సిద్ధం చేస్తోందని, త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. నివేదిక అందిన అనంతరం ప్రభుత్వం సిఫారసులను సమగ్రంగా పరిశీలించి, నిర్దేశిత విధాన ప్రక్రియ ప్రకారం తెలంగాణ మోటార్ వాహన అగ్రిగేటర్ పాలసీని అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపడుతుందని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలో అగ్రిగేటర్ ఆధారిత రవాణా సేవలకు స్పష్టమైన, ఆధునిక, పారదర్శకమైన మరియు సమగ్ర నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హరీశ్‌రావు క్షుద్ర పూజలపై స్పందించాలి

- చట్టబద్ధంగానే కోర్టులో ఎదుర్కొంటామని స్పష్టీకరణ
- హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదని ప్రకటన
- తమకు మూఢనమ్మకాలపై నమ్మకం లేదవి వెల్లడి
- బీజేపీ ఎంపీలు తన ముందు చిన్నపిల్లలంటూ ఎద్దేవా



**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నాయకుడు హరీశ్‌రావును లక్ష్యంగా చేసుకుని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం రోజున హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హరీశ్‌రావు క్షుద్ర పూజలకు ప్రసిద్ధి చెందిన ఆలయాలను ఎందుకు సందర్శించారో, అక్కడ ఎలాంటి పూజలు నిర్వహించారో ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను ఎవరినీ వ్యక్తిగతంగా కించపరచడానికి ఈ వ్యాఖ్యలు చేయలేదని, కేవలం ఆయన సందర్శించిన ప్రదేశాల వెనుక ఉన్న ప్రాధాన్యతను బట్టే ప్రశ్నిస్తున్నానని స్పష్టం చేశారు.హరీశ్‌రావుపై తాను ఎలాంటి అబద్ధాలు ప్రచారం చేయలేదని, నిందలు వేయలేదని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ఒకవేళ ఆయన నుంచి లీగల్ నోటీసులు వస్తే వాటికి భయపడే ప్రసక్తే లేదని, ఏ అంశమైనా న్యాయస్థానంలోనే తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తేల్చిచెప్పారు. ఆయా ఆలయాలకు వెళ్లాల్సిన అవసరం ఆయనకు ఎందుకు వచ్చిందో బయటపెట్టాలన్నారు. రాష్ట్రానికి ఎవరు శని, ఎవరు దరిద్రమో గత శాసనసభ ఎన్నికల తీర్పు ద్వారా ప్రజలు ఇప్పటికే స్పష్టంగా తేల్చేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి మూఢనమ్మకాలు లేవని, పార్టీ త్యాగాల చరిత్రను ప్రతిపక్షాలు తెలుసుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, తనకు మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలను మహేశ్ కుమార్ గౌడ్ పూర్తిగా ఖండించారు. తమ ఇద్దరి మధ్య ఎలాంటి గ్యాప్ లేదని, ప్రతిరోజూ ఫోన్‌లో మాట్లాడుకుంటూ పార్టీ, ప్రభుత్వ సమన్వయంపై చర్చించుకుంటామని వెల్లడించారు. నిన్న కూడా సిఎంతో తాజా పరిణామాలపై మాట్లాడినట్లు తెలిపారు. సమన్వయ కమిటీలో ప్రతి చిన్న విషయాన్ని పంచుకోవాల్సిన అవసరం ముఖ్యమంత్రికి ఉండదని, ముఖ్యమంత్రి స్థానానికి తాము ఇచ్చే గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీ, యాజమాన్యం వేర్వేరు కాదని తేల్చిచెప్పారు.తనకు సంబంధించి కొన్ని ఆడియోలు, వీడియోలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారాలపై టీపీసీసీ అధ్యక్షుడు తీవ్రంగా స్పందించారు. ఆరోపణలు చేసే నాయకులకు దమ్ముంటే ఆ ఆడియోలు, వీడియోలను వెంటనే బహిరంగంగా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ సంస్కృతిలో దొంగచాటుగా ఫిర్యాదులు చేసుకునే అలవాటు ఎవరికీ లేదని, ఏ అభిప్రాయమైనా ముఖాముఖి ప్రత్యక్షంగానే మాట్లాడుకుంటామని చెప్పారు. ప్రభుత్వం మరియు పార్టీ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాల్లో కీలకమైన ప్రజా సమస్యలపై లోతుగా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రతిపక్ష బీజేపీ నాయకుల వైఖరిపై మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడే మాటలన్నీ నీటి మూటలని, ఆయన వ్యాఖ్యలకు ఎలాంటి విలువ లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ అనుభవంలో ఎంపీలు అరవింద్, బండి సంజయ్ ఇద్దరూ తన ముందు చిన్నపిల్లలతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు నిరంతరం తప్పుడు ఆరోపణలకు దిగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని విదేశీ టూర్ల ఖర్చు రూ.550 ఖర్చు

(మొదటి పేజీ తరువాయి)

వివరాల ప్రకారం.. 2025లో ప్రధాని మోదీ 23 దేశాల్లో పర్యటించగా రూ.187 కోట్లు ఖర్చు అయ్యాయి. 2024లో రూ.109 కోట్లు, 2023లో రూ.93 కోట్లు, 2022లో రూ.55 కోట్లు, 2021లో రూ.36 కోట్లు విదేశీ పర్యటనలకు వెచ్చించినట్లు కేంద్రం వెల్లడించింది. 2026లో ఇప్పటివరకు రూ.74.58 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది.ఈ ఏడాది జులై 6 నుంచి 11 వరకు ఇండోనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటించారు. గత ఏడాది ఫ్రాన్స్, అమెరికా, సౌదీ అరేబియా, బ్రెజిల్, చైనా, బ్రిటన్‌తో పాటు మారిషస్, థాయ్‌లాండ్, శ్రీలంక, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా, మాల్దీవులు, జపాన్, భూటాన్, దక్షిణాఫ్రికా, జోర్డాన్, ఒమన్, ఇథియోపియా వంటి దేశాల్లో అధికారిక పర్యటనలు నిర్వహించినట్లు వెల్లడించింది.దేశాల వారీగా చూస్తే.. ఫ్రాన్స్ పర్యటనకు రూ.25 కోట్లు, బ్రెజిల్‌కు రూ.17 కోట్లు, అమెరికాకు రూ.16 కోట్లు, సౌదీ అరేబియాకు రూ.15 కోట్లు, చైనా పర్యటనకు రూ.10 కోట్లు, బ్రిటన్‌కు రూ.9 కోట్లు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ వివరించింది.2021 నుంచి 2025 డిసెంబర్ వరకు జరిగిన విదేశీ పర్యటనల సందర్భంగా కుదిరిన అవగాహన ఒప్పందాల ఫలితంగా 381 బిలియన్ డాలర్ల (రూ.30 లక్షల కోట్లకుపైగా) విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత్‌కు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. అంతర్జాతీయ వేదికలపై భారత భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, వ్యాపార, పెట్టుబడి అవకాశాలను పెంచడం, వ్యూహాత్మక సంబంధాలను విస్తరించడం వంటి అంశాలకు ఈ పర్యటనలు దోహదపడుతున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది.

# గోపాలపురం పాఠశాలకు సీఎం అండ..

- వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్‌కు సీఎం ఆదేశాలు
- ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన కలెక్టర్ దివాకర్
- శిథిల భవనాల స్థానంలో కొత్త గదులు నిర్మించాలని అధికారులకు సూచన
- పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయిని ఇందిరను అభినందించిన అధికారులు
- నిధుల విడుదలతో పాఠశాల మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి

**ఖమ్మం, వెలుతురు, ఆగస్టు 6:**

ఖమ్మం జిల్లాలోని గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలలో కొత్త తరగతి గదుల నిర్మాణం కోసం రూ.25 లక్షలు మంజూరు చేస్తూ వెంటనే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థకు చేరిన భవనాల స్థానంలో కొత్త తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు.ముఖ్యమంత్రి ఆదేశాల అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ గోపాలపురం పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఉపాధ్యాయిని ఇందిరతో ఫోన్‌లో మాట్లాడి పాఠశాల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని అధికారులు అభినందించారు.సీఎం ఆదేశాలతో నిధుల విడుదల ప్రక్రియను కూడా వేగవంతం చేశారు. ఈ



నిధులతో కొత్త తరగతి గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు సురక్షితమైన, మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్‌బీఆర్‌ఎస్ కుమ్మక్కుతో తెలంగాణ దోపిడీ..

- సింగరేణి, ఏఎంఆర్ కాంట్రాక్టులు, విద్యుత్ రంగంలో స్కామ్‌లు
- భట్టి అమెరికా పర్యటనపై ప్రశ్నలు
- పొంగులేటి ఆస్తులు, షెల్ కంపెనీలపై విచారణ జరపాలని డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కుమ్మక్కై తెలంగాణను దోచుకుంటున్నాయని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఖజానాతో పాటు రాష్ట్రాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మూసీ రివర్ ఫ్రంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నర్సింహారెడ్డి, జలమండలి ఎండీగా అశోక్ రెడ్డిని నియమించడాన్ని ఏలేటి ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన అధికారులకే మళ్లీ కీలక బాధ్యతలు ఇవ్వడం కాంగ్రెస్-బీఆర్‌ఎస్ మధ్య ఉన్న సంబంధాలకు నిదర్శనమని అన్నారు. డైరెక్ట్ ఐఏఎస్ అధికారులు ఉండగా వీరినే ఎందుకు తీసుకొచ్చారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రాజెక్టు పేరుతో రూ.92 వేల కోట్లలో రూ.82 వేల కోట్ల టెండర్లను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టర్లకు ఇచ్చారని




ఆరోపించారు. వారు 30 శాతం కమిషన్ తీసుకుని తెలంగాణకు చెందిన చిన్న కాంట్రాక్టర్లకు సబ్ కాంట్రాక్టులు ఇస్తున్నారని విమర్శించారు.యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణంలోనూ భారీ అవినీతి జరుగుతోందని ఏలేటి ఆరోపించారు. 20 స్కూళ్ల పనులను ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించారని, విద్యాశాఖను సీఎం తన వద్ద ఉంచుకోవడం కూడా ఇదే కారణమా అని ప్రశ్నించారు. ఈ అంశాలపై విచారణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని నిలదీశారు.

విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్న సమయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అమెరికా పర్యటనకు వెళ్లడంపై కూడా ఏలేటి ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా అక్రమంగా సంపాదించిన డబ్బు వ్యవహారాల కోసమే విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. ట్రాన్స్‌కో, సింగరేణి సీఎండీలు కూడా అదే పర్యటనలో ఉండటంపై వివరణ ఇవ్వాలని కోరారు.సింగరేణిలో భారీ స్కామ్‌లు జరుగుతున్నాయని, ఏఎంఆర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టులపై విచారణ జరిపే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. రూ.20 వేల కోట్ల కుంభకోణం జరిగిందని మంత్రి వివేక్ చెబుతున్నారని, అలాంటప్పుడు ఏఎంఆర్ కాంట్రాక్టులను ఎందుకు కొనసాగిస్తున్నారని నిలదీశారు. తక్కువ ధరకు బొగ్గు అమ్మి, ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారంటూ ఆరోపించారు.ఒక ఎమ్మెల్యే రూ.470 కోట్ల బ్యాంకు రుణాలు చెల్లించారనే వార్తలపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ డబ్బు భట్టి విక్రమార్కకు సంబంధించినదేనా? ఆయనకు బినామీగా ఆ ఎమ్మెల్యే ఉన్నారా? అనే అంశాలు తేల్చాలని కోరారు.

ఆర్థిక శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కూడా ఏలేటి తీవ్ర ఆరోపణలు చేశారు. 103 షెల్ కంపెనీలు, భారీ ఆస్తుల బదిలీలు, రూ.1 లక్ష కోట్ల విలువైన భూములపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రమే చెల్లింపులు చేసి చిన్న కాంట్రాక్టర్లను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.అన్ని అంశాలను బీజేపీ క్షుణ్ణంగా పరిశీలిస్తోందని, ప్రత్యేక కార్యాచరణతో ఒక్కో అంశాన్ని ప్రజల ముందుకు తీసుకొస్తామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# 20 నెలల్లో 150 జీసీసీలు..

(మొదటి పేజీ తరువాయి)

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో జేఎల్‌ఎల్ (JLL) సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను గురువారం నాడు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను గుర్తించి సిఫారసు చేసే సంస్థగా జేఎల్‌ఎల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాంటి సంస్థ హైదరాబాద్‌ను తన జీసీసీ కేంద్రంగా ఎంచుకోవడం తెలంగాణ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంప్రదాయ ఐటీ కార్యకలాపాలు మార్పులకు లోనవుతున్న తరుణంలో, ఇన్నోవేషన్ ఆధారిత జీసీసీలు భవిష్యత్ ఉపాధికి ప్రధాన కేంద్రాలుగా అవతరిస్తున్నాయని చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ), ఆటోమేషన్ ప్రభావంతో సాంకేతిక రంగంలో మార్పులు వచ్చినా, జీసీసీల ప్రాధాన్యం ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.తెలంగాణలో జీసీసీల వేగవంతమైన విస్తరణకు అత్యుత్తమ మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు ప్రధాన కారణాలన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్ ఎంత కీలక పాత్ర పోషించిందో, ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేస్తున్నాయని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ఏఐ, డీప్‌టెక్, అధునాతన సాంకేతిక రంగాలకు అవసరమైన మానవ వనరులను రాష్ట్రం సిద్ధం చేస్తోందన్నారు.

**హైదరాబాద్‌కు 16% జాతీయ వాటా**

2024 నుంచి 2026 మధ్య దేశవ్యాప్తంగా జీసీసీల కార్యాలయ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు. అదే సమయంలో నగరంలో జరిగిన మొత్తం కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42 శాతానికి చేరుకోవడం హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థలో వాటికి పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ రంగాలకు చెందిన జీసీసీల ఏర్పాటులోనూ హైదరాబాద్ తొలి ఎంపికగా నిలుస్తోందని పేర్కొన్నారు. దీంతో ఐటీ కేంద్రంగా మాత్రమే కాకుండా, అత్యాధునిక సాంకేతిక రంగాల్లోనూ ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు వేదికగా నగరం ఎదుగుతోందన్నారు.

**1,600 మందికి ఉద్యోగాలు**



జేఎల్‌ఎల్ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే వచ్చే రెండేళ్లలో సుమారు 1,600 మందికి ఉపాధి లభించనుంది. ఫైనాన్స్, మానవ వనరులు, ప్రాజెక్టు నిర్వహణ, లీజ్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రపంచవ్యాప్తంగా జేఎల్‌ఎల్ కార్యకలాపాలకు ఈ కేంద్రం సేవలను అందిస్తుంది.కార్యక్రమంలో జేఎల్‌ఎల్ ఇండియా సీఈఓ రాధా ధిర్, హైదరాబాద్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పట్నాయక్, గ్లోబల్ సర్వీస్ సెంటర్ హెడ్ ధీరజ్ పోప్లీ, ఐటీ శాఖ సలహాదారు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫిజియోథెరపిస్టు ఐశ్వర్య రాణికి అరుదైన అవకాశం

- నెలకు రూ.3.5 లక్షల ప్రారంభ వేతనంతో జర్మనీలో ఉద్యోగం
- టామ్‌కామ్ ఆధ్వర్యంలో జర్మన్ భాషలో బీ2 స్థాయి వరకు శిక్షణ
- నియామక పత్రం అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 6:**



పట్టుదలతో నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, విదేశీ భాషపై పట్టు సాధిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలంగాణ యువ ఫిజియోథెరపిస్టు పి.ఐశ్వర్యరాణి నిరూపించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) సహకారంతో జర్మనీలో ఫిజియోథెరపిస్టుగా ఉద్యోగం సాధించారు. నెలకు రూ.3.5 లక్షల ప్రారంభ వేతనంతో ఆమె అక్కడ విధుల్లో చేరనున్నారు.విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో ఐశ్వర్యరాణి టామ్‌కామ్‌ను సంప్రదించారు. జర్మనీలో వైద్య, ఆరోగ్య రంగాల్లో ఉన్న ఉపాధి అవకాశాలకు అనుగుణంగా టామ్‌కామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్మన్ భాష శిక్షణలో చేరారు. క్రమంగా వివిధ స్థాయిలను పూర్తి చేస్తూ బీ2 స్థాయి వరకు జర్మన్ భాషలో శిక్షణ పొందారు. భాషా నైపుణ్యంతో పాటు ఉద్యోగానికి అవసరమైన ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేసి జర్మనీలో ఉద్యోగ అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా శక్తి ( కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీలు) మరియు గనుల శాఖ మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి ఐశ్వర్యరాణికి నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. విదేశాల్లో ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.తెలంగాణ యువతకు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విదేశాల్లో వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు మంచి డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టామ్‌కామ్ ద్వారా నైపుణ్య శిక్షణతో పాటు విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తూ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నామని చెప్పారు.విద్యార్హతలతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలు, విదేశీ భాషలపై పట్టు సాధిస్తే ప్రపంచవ్యాప్తంగా మంచి వేతనాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. జర్మనీతో పాటు ఇతర దేశాల్లోనూ వివిధ రంగాల్లో తెలంగాణ యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఐశ్వర్యరాణి సాధించిన విజయం విదేశాల్లో కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే రాష్ట్ర యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ఐశ్వర్యరాణి జర్మనీలో నెలకు రూ.3.5 లక్షల ప్రారంభ వేతనంతో ఉద్యోగంలో చేరనున్నట్లు అధికారులు తెలిపారు. అక్కడ విధుల్లో చేరిన అనంతరం అవసరమైన వృత్తిపరమైన శిక్షణలను పూర్తి చేయాల్సి ఉంటుందని, వాటిని విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత ఆమె వేతనం మరింత పెరిగే అవకాశం ఉందని వివరించారు.ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐఏఎస్ ఐశ్వర్యరాణిని అభినందించారు. అంతర్జాతీయ ఉద్యోగ విపణిలో వస్తున్న అవకాశాలను తెలంగాణ యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. టామ్‌కామ్ ద్వారా అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి, విదేశీ భాషల శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరైన శిక్షణ, ప్రణాళికతో ముందుకు సాగితే విదేశాల్లో మెరుగైన ఉద్యోగాలను సాధించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో టామ్‌కామ్ అధికారులు, ఐశ్వర్యరాణి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ప్రజల దృష్టి మరల్చడమే బీజేపీ ధ్యేయం: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**



భారతదేశ యువత, రైతులు, కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చేపడుతున్న పోరాటం కేవలం నీట్ పరీక్ష లేదా ఇతర పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలకే పరిమితం కాదని, అది దేశ భవిష్యత్తు, యువత ఉపాధి, ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన ఉద్యమమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు.ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు నిర్వహించిన ఆందోళనలు, పార్లమెంట్ ముట్టడి, ఆ సందర్భంగా జరిగిన పోలీసుల చర్యలు, విద్యార్థులు గాయపడిన ఘటనలు, కోర్టులు చేసిన వ్యాఖ్యలు వంటి అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో సమగ్రంగా సమాధానం చెప్పకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.అలాగే, అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టుకు సంబంధించిన ఆరోపణలు, రైతుల సమస్యలు, యువత ఎదుర్కొంటున్న సంక్షోభం, పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు వంటి ప్రధాన అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా వాటిని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు. ఈ సమస్యలపై సమాధానం చెప్పాల్సిన సమయంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొత్త రాజకీయ అంశాలను తెరపైకి తీసుకువస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇటీవల మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ వంటి అంశాలను అత్యవసరంగా ముందుకు తీసుకురావడం వెనుక కూడా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే రాజకీయ ఉద్దేశమే ఉందని శర్మ ఆరోపించారు. అయితే మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సమర్థిస్తుందని, అదేవిధంగా దేశవ్యాప్తంగా జనగణన, కులగణన పూర్తయిన అనంతరం రాజ్యాంగబద్ధంగా, అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగే విధంగా డీలిమిటేషన్ చేపట్టడాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందని ఆయన స్పష్టం చేశారు.లోక్‌సభ, రాజ్యసభల్లో రాజకీయ సమీకరణాల ద్వారా మెజారిటీ సాధించడంపై కాకుండా, దేశ ప్రజల సమస్యలకు సమాధానాలు చెప్పడంపైనే కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ అనేది ప్రజల సమస్యలకు సమాధానం చెప్పే అత్యున్నత వేదిక అని, అక్కడికి హాజరై దేశ ప్రజల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మరల్చడంలో రాజకీయ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని శర్మ విమర్శించారు. అయితే దేశ ప్రజలు వాస్తవాలను గుర్తిస్తున్నారని, యువత, రైతులు, మహిళలు, నిరుద్యోగుల సమస్యలకు సమాధానం చెప్పకుండా ప్రచార రాజకీయాలతో ప్రజలను ఎక్కువకాలం మభ్యపెట్టడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల సమస్యలపై తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని పి. ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు.

# సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో 5 కోట్ల 49 లక్షల రూపాయలతో వైద్య పరికరాల కొనుగోలుకు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ ఆమోదం తెలిపింది

**సిద్దిపేట వెలుతురు ఆగస్టు 06:**

గురువారం జిల్లా కలెక్టర్ కె హైమావతి అధ్యక్షతన సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సేవలందిస్తున్న వైద్యులు మరియు వైద్య సిబ్బంది వివరాలను సరిగా అందించడంలో విఫలమైన జిజిహెచ్ సూపరింటెండెంట్ మరియు ఇతర వైద్యులపై మంత్రివర్యులు, ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని దానిలో భాగంగా సిద్దిపేట జనరల్ ఆస్పత్రిలో కూడా నాణ్యమైన సేవలను అందిస్తుందని అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రీలో అందుబాటులో ఉన్న నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు ఆశించినంతగా జిల్లా ప్రజలకు అందడం లేదని వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అధికారులు, వైద్యులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను పరిశీలించి, వాటి భర్తీకి అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అదనపు నిధుల కోసం ప్రభుత్వం, జిల్లా ఇంచార్జ్ మంత్రికి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు.ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందిస్తున్న ప్యాలియేటివ్ కేర్ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పీజీ వైద్య విద్యార్థుల సహకారంతో ఆర్‌బీఎస్‌కే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కంటి, వినికిడి లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో మెరుగైన చికిత్స అందించాలని, జిల్లాలోని 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య పరీక్షలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.అనవసరంగా సీ-సెక్షన్ ప్రసవాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారం నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో ఉండేలా పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. . ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా అందుబాటులో లేని అత్యాధునిక వైద్య పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయని, ఈ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు రిఫర్ చేసే రోగులను ప్రభుత్వ అంబులెన్స్ ద్వారానే తరలించాలని ఆదేశించారు.ఆసుపత్రికి అవసరమైన చిన్న చిన్న రిపేర్లు త్రాగునీరు సమస్య రాకుండా చూసుకోవాలని, ఎమర్జెన్సీ సర్వీసులలో సీనియర్ డాక్టర్లు అందుబాటులో ఉండి ఆసుపత్రికి వచ్చే రోజులు ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తిరిగి వెళ్లకుండా సేవలందించాలని అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట జనరల్ ఆస్పత్రి ద్వారా జిల్లా ప్రజలకు సత్వర వైద్య





సేవలు అందించాలనేదే లక్ష్యమని ఆ దిశగా ఆస్పత్రి వైద్యులు సేవలందించాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన అనేక వైద్య పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులు రెగ్యులర్ గా విధులకు హాజరు కావడం లేదని తన దృష్టికి వచ్చిందని, అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. పాలియేటికేర్ సేవలు, పీడియాట్రిక్ కేర్ సేవలు, కీమోథెరపీ, ఆస్పత్రి అంబులెన్స్, ఇన్ పేషంట్ రోగులకు అందించే ఆహారం, వైద్య పరీక్ష సేవలు, ఎన్ఆర్ఐ, సిటీ స్కాన్ తదితర అన్ని సేవలు సమర్థవంతంగా అందించాలని అన్నారు.డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందించడంతో పాటు ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం ద్వారా కంటి, వినికిడి సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందించాలని పేర్కొన్నారు. క్యాన్సర్ రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కీమోథెరపీ సేవలు అందుబాటులో ఉన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, జిల్లాలోని 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గర్భిణులకు అవసరమైన టిఫా స్కాన్లు ప్రభుత్వ వ్యవస్థలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసర సీ-సెక్షన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే ఆహారం నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు శాసనసభ్యులు హరీష్ రావులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంగీత షా, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్ల నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోండి...

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**





ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)ను బూత్ స్థాయిలో పార్టీ పట్టును బలోపేతం చేసే కార్యక్రమంగా భావించి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గురువారం రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో ఆయన అధ్యక్షతన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల కీలక సమావేశం జరిగింది. రాబోయే "హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్ నగర్" పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు, సర్ ప్రక్రియ పురోగతిని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షించి క్యాడర్‌కు మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. పాత, కొత్త నాయకులు సమన్వయంతో వ్యవహరించి ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. పట్టభద్రుల్లో ఓటరు నమోదు ప్రాముఖ్యతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఓటరు నమోదును చేపట్టాలని, బూత్ స్థాయిలోని ప్రతి గ్రాడ్యుయేట్‌ను పార్టీ శ్రేణులు కలిసేలా కార్పొరేషన్ల చైర్మన్లు, అసెంబ్లీ, పార్లమెంట్ బాధ్యులు, జిల్లా అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ఎన్నికల హామీల అమలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అలాగే బీఆర్ఎస్, బీజేపీల వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులతో పాటు సంబంధిత పార్టీ బాధ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక ఉంటుందని, ఈ విషయంలో తుది నిర్ణయం హైకమాండ్‌దేనని తేల్చి చెప్పారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో చేరేలా మరియు తప్పులను సరిదిద్దేలా సర్ ప్రక్రియపై పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్ గౌడ్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, అరికెపూడి గాంధీ, కార్పొరేషన్ ఛైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బండి రమేష్, డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, నర్సింహా రెడ్డి, ధారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 6:**






తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, ఎల్. రమణ, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, సి. అంజిరెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై ప్రొఫెసర్ జయశంకర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా చాటి చెప్పిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవితాంతం పోరాడిన ఆయన ఆశయాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన త్యాగాలు, అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు.ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మూడు తరాల ఉద్యమాలలో జయశంకర్ పాత్ర ఉందని, ఆయన నిరాడంబర జీవనం, నిజాయితీ, నిబద్ధతతో సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ స్వప్నాన్ని ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా మార్చుకుని చివరి శ్వాస వరకు ఉద్యమించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణే ధ్యేయంగా, తెలంగాణే లక్ష్యంగా ఆ మహనీయుడు తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. విద్యార్థి దశ నుండి చనిపోయే వరకుశాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చాటిచెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి వివరిస్తూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపిన గొప్ప నాయకుడని అన్నారు.

# మండల్ ఆశయాలే సామాజిక న్యాయానికి దిక్సూచి సమానత్వ భారత నిర్మాణంలో కాంగ్రెస్ సంకల్పం

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వాన్ని హామీ ఇచ్చినప్పటికీ, చరిత్రలో ఏర్పడిన సామాజిక, విద్యా, ఆర్థిక అసమానతలు ఒకే రోజులో తొలగిపోలేదు. శతాబ్దాలుగా అవకాశాలకు దూరమైన వర్గాలను సమాన స్థాయికి తీసుకురావాలంటే ప్రత్యేక చర్యలు అవసరమనే ఆలోచనతోనే రాజ్యాంగ నిర్మాతలు సామాజిక న్యాయాన్ని భారత ప్రజాస్వామ్యానికి మూల సూత్రంగా నిలిపారు. ఈ భావనకు చట్టబద్ధమైన రూపమే రిజర్వేషన్ వ్యవస్థ.రిజర్వేషన్లు అనేవి ఎలాంటి దానం కాదు, ఎవరికైనా ఇచ్చే ప్రత్యేక వరం కాదు. అవి చరిత్రలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే రాజ్యాంగబద్ధమైన హక్కు. సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడం దీని ప్రధాన లక్ష్యం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 15(5), 16(4), 16(4A), 46, 340 వంటి నిబంధనలు ఈ దిశలో ప్రభుత్వాలకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించాయి.

భారతదేశంలో సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటానికి మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, ఛత్రపతి సాహూ మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు పునాది వేశారు. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం అందరికీ సమానంగా అందాలనే వారి ఆలోచనలు స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ప్రభుత్వ విధానాలుగా రూపుదిద్దుకున్నాయి.ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం 1953లో కాకా కలేల్కర్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త అయిన దత్తాత్రేయ బాలకృష్ణ కాకా కలేల్కర్ అధ్యక్షతన ఏర్పడిన ఈ కమిషన్ స్వతంత్ర భారత దేశంలో వెనుకబడిన తరగతుల సమస్యలను శాస్త్రీయంగా అధ్యయనం చేసిన తొలి అధికారిక కమిషన్. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించడానికి ప్రమాణాలు రూపొందించడం, వారి జాబితాను తయారు చేయడం, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలను సూచించడం ఈ కమిషన్ ముఖ్య బాధ్యతలు.కాకా కలేల్కర్ కమిషన్ నివేదిక పూర్తి స్థాయిలో అమలుకాకపోయినా, వెనుకబడిన వర్గాల సమస్యలను జాతీయ చర్చలోకి తీసుకురావడంలో అది చారిత్రక పాత్ర పోషించింది. అదే తరువాతి కాలంలో మరింత సమగ్ర అధ్యయనానికి మార్గం సుగమం చేసింది.ఈ నేపథ్యంలోనే 1979లో అప్పటి జనతా పార్టీ ప్రభుత్వం బిందేశ్వరి ప్రసాద్ మండల్ అధ్యక్షతన సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల కమిషన్ (SEBC)ను ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా విస్తృతంగా అధ్యయనం చేసిన ఈ కమిషన్ భారత సామాజిక నిర్మాణాన్ని లోతుగా విశ్లేషించి, వెనుకబడిన వర్గాల వాస్తవ పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించింది.1980 డిసెంబర్ 31న సమర్పించిన మండల్ కమిషన్ నివేదిక భారతదేశ సామాజిక న్యాయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. దేశ జనాభాలో సుమారు 52 శాతం మంది ఇతర వెనుకబడిన తరగతులకు (OBC) చెందిన వారని అంచనా వేస్తూ, 3,743 కులాలను ఓబీసీలుగా గుర్తించింది. ఈ నివేదిక కేవలం గణాంకాల సమాహారం కాదు; సామాజిక అసమానతలను శాస్త్రీయంగా అంచనా వేసి, వాటి పరిష్కారానికి రాజ్యాంగబద్ధమైన మార్గాన్ని సూచించిన చారిత్రక పత్రం.మండల్ కమిషన్ ప్రత్యేకత ఏమిటంటే, వెనుకబడిన వర్గాలను గుర్తించడానికి సామాజిక, విద్యా, ఆర్థిక అంశాలను సమగ్రంగా పరిగణించింది. కేవలం కులాన్ని మాత్రమే కాకుండా, విద్యా వెనుకబాటుతనం, జీవన ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులను కూడా విశ్లేషించింది. ఇదే ఈ కమిషన్‌ను చరిత్రలో ప్రత్యేకంగా నిలబెట్టింది.భారతదేశంలో సామాజిక న్యాయం గురించి మాట్లాడేటప్పుడు ఒక విషయం స్పష్టంగా గుర్తుంచుకోవాలి. సమానత్వం అంటే అందరినీ ఒకేలా చూడటం కాదు. అవకాశాలకు దూరమైన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి, వారిని దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే నిజమైన సమానత్వం. అదే భారత రాజ్యాంగ ఆత్మ. అదే మండల్ కమిషన్ సందేశం.భారతదేశంలో వెనుకబడిన వర్గాల సమస్యలను గుర్తించి, వారికి రాజ్యాంగబద్ధమైన అవకాశాలు కల్పించాలంటే శాస్త్రీయమైన ప్రమాణాలు అవసరమని మండల్ కమిషన్ విశ్వసించింది. అందుకే అప్పటి వరకు అమలులో ఉన్న సాధారణ అంచనాలకు బదులుగా సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా పరిశీలించే విధానాన్ని అనుసరించింది. ఈ కారణంగానే మండల్ కమిషన్ నివేదిక నేటికీ సామాజిక న్యాయ చర్చల్లో అత్యంత ప్రామాణిక పత్రంగా పరిగణించబడుతోంది.కమిషన్ దేశవ్యాప్తంగా విస్తృత సర్వేలు నిర్వహించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేలాది కుటుంబాల జీవన పరిస్థితులను పరిశీలించింది. రాష్ట్ర ప్రభుత్వాల నివేదికలు, జనాభా గణాంకాలు, విద్యా, ఉద్యోగ వివరాలు, సామాజిక అధ్యయనాలను విశ్లేషించి వెనుకబడిన వర్గాల స్థితిగతులను అంచనా వేసింది. ఈ అధ్యయనం ఆధారంగానే దేశ జనాభాలో సుమారు 52 శాతం మంది ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) చెందినవారని పేర్కొంది.

## ఓబీసీలను గుర్తించేందుకు 11 ప్రమాణాలు

మండల్ కమిషన్ మొత్తం 11 సూచికలను రూపొందించింది. వాటిని మూడు విభాగాలుగా విభజించింది.సామాజిక ప్రమాణాలు సమాజంలో సామాజికంగా వెనుకబడినవారిగా గుర్తింపు పొందడం, ప్రధానంగా శారీరక శ్రమపై ఆధారపడే జీవన విధానం, బాల్య వివాహాల ప్రాబల్యం, మహిళల ఉపాధి రాష్ట్ర సగటు కంటే ఎక్కువగా ఉండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ సూచికలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది.



విద్యా ప్రమాణాలు

పాఠశాలల్లో చేరికల శాతం, మధ్యలోనే చదువు మానివేసే వారి సంఖ్య, మెట్రిక్ ఉత్తీర్ణత శాతం వంటి అంశాలను పరిశీలించింది. విద్యలో వెనుకబాటుతనం సామాజిక అసమానతకు ప్రధాన కారణమని కమిషన్ స్పష్టం చేసింది.

**ఆర్థిక ప్రమాణాలు**

కుటుంబ ఆస్తుల విలువ, గృహాల పరిస్థితి, తాగునీటి అందుబాటు, వినియోగ రుణాలపై ఆధారపడే పరిస్థితి వంటి అంశాలను కూడా విశ్లేషించింది.ఈ మూడు విభాగాల్లో మొత్తం 11 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు పొందిన వర్గాలను ఓబీసీలుగా గుర్తించింది. కేవలం కులం ఆధారంగా కాకుండా సామాజిక-ఆర్థిక వాస్తవాల ఆధారంగా వెనుకబడిన వర్గాలను గుర్తించడానికి ఇది ఒక శాస్త్రీయ విధానంగా నిలిచింది.

**ముఖ్య సిఫార్సులు**

మండల్ కమిషన్ అత్యంత ప్రాధాన్యంగా చేసిన సిఫార్సు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించాలనేది. ఇది ఎస్సీ, ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్లకు అదనంగా ఉండాలని సూచించింది.

అంతేకాకుండా:ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ నిధులు పొందే విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని సిఫార్సు చేసింది.

**వయోపరిమితిలో సడలింపు కల్పించాలని సూచించింది.**

రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించింది.

రిజర్వు పోస్టులు భర్తీ కాకపోతే మూడు సంవత్సరాల వరకు క్యారీ ఫార్వర్డ్ చేయాలని పేర్కొంది.

అవసరమైన చట్టాలను రూపొందించి ఈ సిఫార్సులకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సిఫార్సుల వెనుక ఉన్న ఉద్దేశం కేవలం ఉద్యోగాలు కల్పించడం కాదు. శతాబ్దాలుగా ప్రభుత్వ వ్యవస్థల్లో ప్రాతినిధ్యం లేకుండా ఉన్న వర్గాలకు సముచిత భాగస్వామ్యం కల్పించడం.

**వి.పి. సింగ్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం**

మండల్ కమిషన్ నివేదిక 1980లో సమర్పించబడినా, దాదాపు పదేళ్ల పాటు అమలుకు నోచుకోలేదు. చివరకు 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ నిర్ణయం భారత రాజకీయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన నిర్ణయాలలో ఒకటిగా నిలిచింది. దేశవ్యాప్తంగా మద్దతు, వ్యతిరేకత రెండూ వ్యక్తమయ్యాయి. అయితే వెనుకబడిన వర్గాలకు ఇది కొత్త ఆశలను నింపింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా రంగంలో, పరిపాలనలో వారికి అవకాశాల ద్వారాలు తెరుచుకున్నాయి.ఈ నిర్ణయం తరువాత సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా ప్రభుత్వ విధానంగా మారింది. బీసీల రాజకీయ చైతన్యం పెరిగింది. ప్రభుత్వ వ్యవస్థల్లో వారి భాగస్వామ్యం గణనీయంగా విస్తరించింది.మండల్ కమిషన్ భారతదేశానికి చెప్పిన ప్రధాన సందేశం ఒక్కటే——సమాన అవకాశాలు లేకుండా సమానత్వం సాధ్యం కాదు. అందుకే సామాజిక న్యాయం అనేది కేవలం రాజ్యాంగంలోని ఒక పదం కాదు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఆచరణాత్మక విధానం.మీరు కోరిన అంశాలపై సంపాదకీయ (Editorial/Op-Ed) శైలిలో భాగం-3 ఇక్కడ అందిస్తున్నాను.మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తూ 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇతర వెనుకబడిన తరగతులకు (OBC) 27 శాతం రిజర్వేషన్ ప్రకటించడం భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపు. ఈ నిర్ణయం సామాజిక న్యాయానికి బలమైన పునాది వేసినప్పటికీ, దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఒకవైపు వెనుకబడిన వర్గాలు దీనిని చారిత్రక విజయంగా స్వాగతించగా, మరోవైపు దీనిని సవాలు చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ పరిణామాలే భారత రాజ్యాంగ చరిత్రలో అత్యంత ప్రాధాన్యమైన ఇంద్రా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) తీర్పుకు దారితీశాయి.తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పు రిజర్వేషన్ వ్యవస్థకు కీలకమైన న్యాయపరమైన చట్రాన్ని నిర్దేశించింది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాజ్యాంగం ప్రభుత్వాలకు ఇచ్చిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే సమయంలో రిజర్వేషన్ విధానం సమానత్వ సూత్రానికి విరుద్ధం కాదని, వాస్తవ సమానత్వాన్ని సాధించే రాజ్యాంగ సాధనమని పేర్కొంది.అయితే ఈ తీర్పు కొన్ని ముఖ్యమైన పరిమితులను కూడా నిర్దేశించింది. వాటిలో అత్యంత ప్రాధాన్యం పొందింది క్రీమీ లేయర్ సూత్రం. వెనుకబడిన వర్గాల్లో ఆర్థికంగా, సామాజికంగా గణనీయంగా అభివృద్ధి చెందిన కుటుంబాలకు చెందిన వ్యక్తులు రిజర్వేషన్ ప్రయోజనాల పరిధిలోకి రాకూడదనే అభిప్రాయాన్ని న్యాయస్థానం వ్యక్తం చేసింది. ఈ విధానం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటంటే, రిజర్వేషన్ ప్రయోజనాలు నిజంగా వెనుకబడిన వర్గాలకే చేరాలని చూడటం.అదే సమయంలో మొత్తం రిజర్వేషన్లు సాధారణంగా 50 శాతం మించకూడదనే అభిప్రాయాన్ని కూడా సుప్రీంకోర్టు వ్యక్తం చేసింది. తరువాతి కాలంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఈ అంశంపై భిన్నమైన న్యాయ, శాసన పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ, ఇంద్రా సాహ్నీ తీర్పు భారత రిజర్వేషన్ విధానానికి ఒక ప్రధాన న్యాయ ఆధారంగా కొనసాగుతోంది.అయితే ఒక ప్రశ్న నేడు కూడా సమాజం ముందుంది. ఏడు దశాబ్దాల తర్వాత కూడా సామాజిక న్యాయం లక్ష్యం పూర్తిగా నెరవేరిందా? ప్రభుత్వ వ్యవస్థల్లో, ఉన్నత విద్యలో, విధాన నిర్ణయ స్థాయిలో అన్ని వెనుకబడిన వర్గాలకు వారి జనాభాకు తగిన ప్రాతినిధ్యం లభించిందా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకాలంటే సమకాలీన గణాంకాలు, సమగ్ర అధ్యయనం అవసరం.ఇదే నేపథ్యంలో దేశవ్యాప్తంగా కులగణన (Caste Census) నిర్వహించాలనే డిమాండ్ బలపడుతోంది. ఈ అంశాన్ని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రజా విధాన చర్చగా తీసుకొచ్చింది. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ పదేపదే ఒక అంశాన్ని ప్రస్తావిస్తున్నారు——దేశంలో ప్రతి వర్గం జనాభా ఎంత? ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య, ప్రజా సంస్థలు, నిర్ణయాధికార స్థానాల్లో వారి భాగస్వామ్యం ఎంత? అనే ప్రశ్నలకు వాస్తవ గణాంకాల ఆధారంగా సమాధానం ఉండాలని ఆయన వాదిస్తున్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు తెచ్చిన "జిత్నీ ఆబాదీ – ఉత్నా హక్" అనే నినాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నినాదం యొక్క రాజకీయ, సామాజిక అర్థం ఏమిటంటే, జనాభా నిర్మాణం, అవకాశాల పంపిణీ, ప్రభుత్వ విధానాల మధ్య ఉన్న సంబంధాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకోవాలనే వాదన. దీనికి మద్దతు ఇచ్చేవారు పారదర్శక డేటా ఆధారంగా విధానాలు రూపొందించడం సామాజిక న్యాయాన్ని బలోపేతం చేస్తుందని అంటున్నారు. మరోవైపు, విమర్శకులు దీని అమలు విధానం, సామాజిక ప్రభావం, పరిపాలనా సవాళ్లపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అంశాలపై విభిన్న అభిప్రాయాలు సహజమే.కాంగ్రెస్ పార్టీ దృక్పథంలో సామాజిక న్యాయం అనేది కేవలం రిజర్వేషన్ అంశానికి మాత్రమే పరిమితం కాదు. నాణ్యమైన విద్య, సమాన ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలు, ఆర్థిక వనరుల ప్రాప్తి, రాజకీయ ప్రాతినిధ్యం, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు, మైనారిటీల సాధికారత——ఇవన్నీ కలిసే సమగ్ర సామాజిక న్యాయ దృక్పథాన్ని నిర్మిస్తాయని పార్టీ చెబుతోంది. రాజ్యాంగ విలువల పరిరక్షణ, బలహీన వర్గాలకు అవకాశాల విస్తరణ, ప్రజాస్వామ్య సంస్థల్లో భాగస్వామ్యం పెంపు వంటి అంశాలను కూడా ఈ దృక్పథంలో భాగంగా పేర్కొంటోంది.సామాజిక న్యాయం ఒక నిరంతర ప్రక్రియ. సమాజంలో మార్పులు వస్తున్న కొద్దీ ప్రభుత్వ విధానాలు కూడా సమకాలీన వాస్తవాలకు అనుగుణంగా ఉండాలి. అయితే ఆ మార్పులు రాజ్యాంగ విలువలకు, న్యాయస్థానాల మార్గదర్శకాలకు లోబడి ఉండడం కూడా అంతే ముఖ్యం. అందుకే డేటా ఆధారిత విధానాలు, పారదర్శక నిర్ణయాలు, సమాన అవకాశాలు, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ——ఈ నాలుగు సూత్రాలే భవిష్యత్ భారత సామాజిక న్యాయ ప్రయాణానికి బలమైన పునాదిగా నిలుస్తాయి.మండల్ కమిషన్ ప్రారంభించిన సామాజిక న్యాయ చర్చ నేడు కులగణన, సమాన ప్రాతినిధ్యం, రాజ్యాంగ హక్కులు, అభివృద్ధిలో భాగస్వామ్యం వంటి విస్తృత అంశాలకు విస్తరించింది. ఈ చర్చను వాస్తవాలు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువల ఆధారంగా ముందుకు తీసుకెళ్లినప్పుడే సమానత్వ భారత నిర్మాణం సాధ్యమవుతుంది.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించినప్పటికీ, సామాజిక న్యాయం సంపూర్ణంగా సాకారం కావాలంటే రాజ్యాంగంలోని సంక్షేమ సూత్రాలు ప్రభుత్వ విధానాల్లో ప్రతిఫలించాలి. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక అవకాశాలు, నిర్ణయాధికార వ్యవస్థల్లో భాగస్వామ్యం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఈ దిశగా మండల్ కమిషన్ చూపిన మార్గం నేటికీ మార్గదర్శకంగానే ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సామాజిక న్యాయం అంశంపై విస్తృత చర్చ ప్రారంభమైంది. ముఖ్యంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు వంటి వర్గాలకు అభివృద్ధి ఫలాలు సమానంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం మరింత పెరిగింది. ప్రజాస్వామ్యంలో సంఖ్యాపరంగా అధికంగా ఉన్న వర్గాలకు నిర్ణయాధికార వ్యవస్థల్లో కూడా తగిన స్థానం ఉండాలని బహుజన సమాజం చాలా కాలంగా కోరుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పాలనలో కీలక సూత్రంగా ప్రకటించింది. విద్య, సంక్షేమం, ఉపాధి, సామాజిక సాధికారత వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాలకు అవకాశాలు పెంచే దిశగా చర్యలు తీసుకుంటోంది. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక విధానాలు, విద్యా అవకాశాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం, సంక్షేమ కార్యక్రమాల బలోపేతం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తోంది. సామాజిక న్యాయం ఒక సంక్షేమ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య పరిపాలనకు మూల సూత్రమనే దృక్పథంతో ముందుకు సాగుతోంది.అయితే, సామాజిక న్యాయం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు, మేధావులు, యువత కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలి. సమాజంలో సమానత్వం అంటే ఒక వర్గం అభివృద్ధి చెందడం కాదు; ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం. అదే రాజ్యాంగం చెప్పిన న్యాయం.భారతదేశంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు వంటి వర్గాల అభివృద్ధికి రాజ్యాంగం కల్పించిన అవకాశాలను సమర్థవంతంగా అమలు చేయడం అత్యంత అవసరం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4), 46, 340 వంటి నిబంధనలు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందిస్తున్నాయి. వీటి అమలు బలోపేతం కావడం ద్వారా సమానత్వ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చు.నేటి భారతదేశంలో సామాజిక న్యాయం చర్చ కేవలం రిజర్వేషన్లతో ముగియదు. నాణ్యమైన ప్రభుత్వ విద్య, అందుబాటులో ఉన్నత విద్య, సమాన ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహం, ఆర్థిక వనరులకు సులభ ప్రాప్యత, ప్రజా సంస్థల్లో పారదర్శక నియామకాలు——ఇవన్నీ కలిపే సామాజిక న్యాయానికి సంపూర్ణ రూపం. ఈ అంశాలపై నిరంతర విధాన సంస్కరణలు అవసరం.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని తన రాజకీయ సిద్ధాంతంలో ప్రధాన అంశంగా భావిస్తోంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగ విలువలను ఆధారంగా చేసుకొని విధానాలు రూపొందించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోంది. దేశంలో కులగణన నిర్వహించాలనే డిమాండ్ కూడా ఇదే దృక్పథంలో భాగం. జనాభా నిర్మాణం, సామాజిక పరిస్థితులు, అవకాశాల పంపిణీపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటే, భవిష్యత్ విధానాల రూపకల్పన మరింత సమాచార ఆధారితంగా ఉండగలదని పార్టీ వాదిస్తోంది.మండల్ కమిషన్ మనకు నేర్పిన గొప్ప పాఠం ఏమిటంటే——సామాజిక న్యాయం అనేది ఒకసారి అమలు చేసి ముగించే కార్యక్రమం కాదు అది నిరంతరం సమీక్షించాల్సిన ప్రజాస్వామ్య ప్రక్రియ. సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వాలు, శాసనసభలు, న్యాయవ్యవస్థ, ప్రజాసంఘాలు కలిసి పనిచేసినప్పుడే రాజ్యాంగం ఆకాంక్షించిన సమానత్వం మరింత బలపడుతుంది.బిందేశ్వరి ప్రసాద్ మండల్, కాకా కలేల్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, ఛత్రపతి సాహూ మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు కలలు కన్న సమాజం కేవలం చట్టాల్లో కాదు, ప్రజల జీవితాల్లో కనిపించాలి. విద్యావంతుడైన ప్రతి యువకుడు, అవకాశాలు పొందిన ప్రతి మహిళ, ప్రభుత్వ వ్యవస్థల్లో స్థానం సంపాదించిన ప్రతి వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి ఆ మహనీయుల ఆశయాల సజీవ ప్రతిరూపం.మండల్ కమిషన్ డే సందర్భంగా మనం గతాన్ని స్మరించుకోవడమే కాదు, భవిష్యత్ కార్యాచరణపై కూడా దృష్టి పెట్టాలి. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య భాగస్వామ్యం——ఈ నాలుగు సూత్రాలే భారతదేశాన్ని మరింత సమగ్రంగా, సమానత్వంతో కూడిన దేశంగా తీర్చిదిద్దగలవు.సమాజంలో ఎవ్వరూ వెనుకబడకుండా, ప్రతి ఒక్కరికీ తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కల్పించడం ప్రజాస్వామ్యానికి నిజమైన విజయంగా నిలుస్తుంది. అదే మండల్ కమిషన్ ఆశయం. అదే భారత రాజ్యాంగం సందేశం. అదే కాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తున్న సామాజిక న్యాయ దిశ.సమాన అవకాశాలు ఉన్నప్పుడే సమానత్వం సాధ్యమవుతుంది. సమానత్వం ఉన్నప్పుడే సామాజిక న్యాయం సాకారమవుతుంది. సామాజిక న్యాయం సాకారమైనప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుంది.



డా. కేతూరి వెంకటేష్ రాష్ట్ర కన్వీనర్, టీపీసీసీ ఓబీసీ విభాగం

# బీజేపీ, బీఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని విచార్ విభాగ్ తిప్పికొట్టాలి



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విచార్ విభాగ్ (ఇంటెలెక్చువల్ సెల్) రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి విచార్ విభాగ్ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ విచార్ విభాగ్ చైర్మన్ కెప్టెన్ ప్రవీణ్ దావర్, వైస్ చైర్‌పర్సన్ పుష్ప లక్ష్మణ స్వామి, టీపీసీసీ విచార్ విభాగ్ చైర్మన్ ఎ. శ్యామ్ మోహన్ పాల్గొన్నారు.సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విచార్ విభాగ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచే ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ సూత్రాలు, అభ్యుదయ భావాలను బలోపేతం చేయడంలో ఈ విభాగం సేవలందిస్తోందని చెప్పారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌పై నిరంతరం అసత్య ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులం, మతం, వర్గం, ప్రాంతానికి అతీతంగా ప్రతి పౌరుడి సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలతో కాంగ్రెస్ ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.లౌకికవాదం, సామాజిక సామరస్యం, రాజ్యాంగ పరిపాలన పట్ల కాంగ్రెస్ అంకితభావంతో ఉందని, మత ప్రాతిపదికన విభజన రాజకీయాలను వ్యతిరేకిస్తుందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సమానత్వం, న్యాయం, జాతీయ ఐక్యత, సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యాలని పునరుద్ఘాటించారు.టీపీసీసీ విచార్ విభాగ్ చైర్మన్ ఎ. శ్యామ్ మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు. కాంగ్రెస్ భావజాలాన్ని బలోపేతం చేయడంలో విచార్ విభాగ్ దశాబ్దాలుగా పోషిస్తున్న పాత్రను వివరించారు.ఏఐసీసీ విచార్ విభాగ్ చైర్మన్ కెప్టెన్ ప్రవీణ్ దావర్ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ-కాశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనలు పెరిగాయని, అయోధ్య రామమందిరానికి సంబంధించిన ఆర్థిక అవకతవకలను ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. అలాగే మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చారిత్రక పాత్రను ప్రస్తావిస్తూ ఆర్ఎస్ఎస్ భావజాలంపై విమర్శలు చేశారు.ఏఐసీసీ విచార్ విభాగ్ వైస్ చైర్‌పర్సన్ పుష్ప లక్ష్మణ స్వామి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య సంస్థల బలోపేతం, శాస్త్రీయ దృక్పథం, సామాజిక సామరస్యంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉపాధి కల్పన, ఎంఎస్ఎంఈల బలోపేతం, రైతుల సాధికారత, నాణ్యమైన విద్య, పరిశోధన, కృత్రిమ మేధస్సు, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధనం, ఆరోగ్యం, అంతరిక్ష పరిశోధన వంటి రంగాల్లో భారత్ ప్రపంచ నాయకత్వం సాధించాలని ఆకాంక్షించారు. దేశ అభివృద్ధిని కేవలం జీడీపీతో కాకుండా విద్య, వైద్యం, ఉపాధి, సమానత్వం, సంస్థాగత బలోపేతం, పౌరుల స్వేచ్ఛల ఆధారంగా కొలవాలని సూచించారు.

## ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 06 :**



తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనదని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన సిద్ధాంతాలతో దిశానిర్దేశం చేసి, ప్రతి ఒక్కరిలోనూ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన మహనీయుడు జయశంకర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, తెలంగాణ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జయశంకర్ సేవలు, ఆయన అందించిన సిద్ధాంతాలు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలిచిపోతాయని చైర్మన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, మరియు స్థానిక నాయకులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు భక్తిశ్రద్ధలతో అంజలి ఘటించారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వాలు గద్దె దిగాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర పిలుపు.

**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి ఆగస్టు 06:**

భారతదేశ వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని ఆ సమస్యలను కేంద్ర ప్రభుత్వం తీర్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందున కేంద్రంలో ప్రభుత్వ మార్పును కోరుతూ సిపిఐ ప్రచార యాత్రలను నేడు కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్టలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసు రత్నలు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి నిత్యవసర వస్తువుల ధరల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అంతర్జాతీయంగా చమురుధరలు తగ్గినప్పటికీ ఇక్కడ చమర ధరలు తగ్గించకుండా పేద ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపుతున్నారని, అలాగే సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగం కల్పిస్తామని హామీలు ఇచ్చి ఉన్న ఉద్యోగాలను తొలగించి ప్రభుత్వ రంగ సంస్థలను మూసేశారని విమర్శించారు. ప్రజా సమస్యల కోసం పోరాడే వారిని ప్రశ్నిస్తున్న వారిని ద్రోహులుగా చిత్రీకరించడం తప్పించి ప్రజలకు సమస్యలను ఎక్కడా పరిష్కరించట్లేదని ఎక్కడైనా తిరుగుబాటు వస్తే అక్కడ మతం, దేవుడు పేరుతోటి రాజకీయం తప్పిస్తే ప్రజలకు అవసరమైనటువంటి వాటిని తీర్చలేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే 15 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చి 15 లక్షల మాటేమో గానీ ప్రజల దగ్గర నుంచి టాక్స్ ల పేరుతో ప్రతి వ్యక్తి దగ్గర సంవత్సరానికి సుమారు ఒక లక్ష వసూలు చేస్తున్నారని దానివల్ల ఇప్పటికే బిజెపి ప్రభుత్వానికి ప్రజలే 15 లక్షలు కట్టినట్లు కనిపిస్తుందని అయినప్పటికీ ప్రజల కోసం పనిచేయకుండా గత 70 సంవత్సరాల నుంచి లేని అప్పును బిజెపి ప్రభుత్వం వచ్చినంక 100 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను మోసం చేసింది అని అన్నారు. బిజెపి ప్రభుత్వంలో కేవలం ఆదాని, అంబానీ లాంటి వ్యాపారవేత్తలే లాభపడ్డారు తప్పిస్తే ప్రజలు మాత్రం నష్టపోయారని అన్నారు. అందుకే దేశంలో మార్పు రావాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కార్యకర్తలకు



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం జగద్గిరిగుట్ట సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభమై దేవమ్మ బస్తి బీరప్ప నగర్ లో ప్రచారం నిర్వహించి ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు యువజన నాయకులు కీర్తి, శ్రీకాంత్, వంశీ సిపిఐ నాయకులు నరసయ్య, బక్కరి మల్లేష్, శ్రీనివాస్ చారి, నగేష్ చారి, బాల నర్సయ్య, సాగర్, దీప,రమేష్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులం జైలు బరో కార్యక్రమంలో పాల్గొంటాం సిఐటియు



**మంచాల వెలుతురు ఆగస్టు 06:**

మంచాల మండలం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికులు జైలుభరో కార్యక్రమంలో పాల్గొంటామని ముందుగా ఎంపీడీవో అధికారికి నోటీస్ అందజేశారు ఈసందర్భంగామా ట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డిజి ల్లా కార్యదర్శి గ్యార పాండు సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు సౌకర్యాలపై దాడి చేస్తూ యజమానులను ప్రయోజనం కలిగించే వి ధంగా 2025నవంబర్ 21న నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెచ్చింది29కార్మిక చట్టాలను రద్దు చేసింది వీటివల్ల కార్మికులు ఉద్యోగులపై పనిభారం పెరుగుతుంది అన్నారు జీతభత్యాలు పెరగవు ఉద్యోగభద్రత ఉండదు సంక్షేమ పథకాలు అమలు నీరు గారుతుందనీ వీటిని దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నా యి అన్నారు మాత్మగాంధీ ఉపాధిహామీ పథకంలో మార్పులు చేశారు అని అన్నారు దీనివల్ల వ్యవసాయ కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది నూతన విద్యావిధానం వల్ల విద్యారంగం పూర్తి స్థాయి కార్పొరేటీకరుణ అవుతుందని అన్నారు విద్యుత్ సవర్ణ బిల్లువల్ల వినియోగదారులపై భారం పడుతుందనిప్రభుత్వం విద్యుత్ రంగం ప్రైవేటు పరం అవుతుందని అన్నారు రైతులు గిట్టుబాటుధర ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు వీటన్నిటికీ నిరసన గా దేశవ్యా ప్తంగా అన్ని కేంద్రరాష్ట్రకార్మిక సంఘాలు సంయుక్త కిషన్ మోర్చాఆధ్వర్యంలో 2026 ఆగస్టు10 న జైలుబరో కార్యక్రమానికి పిలుపునిచ్చామని అన్నారు దేశవ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు వివిధ స్కీములలో పనిచేస్తున్న అందరు పాల్గొని పిలుపునిచ్చారుఈ పిలుపులో తెలంగాణగ్రా మ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యా ప్తంగా పాల్గొంటున్నామని తమరికి తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలోయూనియ న్ మంచాల మండల అధ్యక్షులు దూసరి భాస్కర్ కార్యదర్శి జపాల జంగయ్య నంది గ్రామ సు రేష్ కుమారస్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు

### పోచంపల్లి గ్రామంలో రూ.82 లక్షల

## CMC నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 06 (వెలుతురు):**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో CMC నిధుల నుంచి రూ.82 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.మంజూరైన పనుల్లో సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి రూ.20 లక్షలు, గాయత్రీ ఇండస్ట్రీస్ 66 నుండి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, మేడ్చల్ రోడ్డు నుండి గాయత్రీ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.32 లక్షలు, యూజీడీ (UGD) పనులకు రూ.15 లక్షలు కేటాయించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, డివిజన్‌లోని ప్రతి కాలనీ, ప్రతి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సదానంద్, కాలనీ నాయకులు కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలోని శ్రీ ఆయుష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఘనంగా డా. ఉక్కుల అశోక్ జన్మదిన వేడుకలు

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 06:**

ఇబ్రహీంపట్నం శ్రీ ఆయుష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లోతెలంగాణ పీసీసీ ఎస్సీ విభాగం స్టేట్ జ నరల్ సెక్రటరీ డా.ఉక్కుల అశోక్ గారి జన్మదిన వేడుకలు హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి డాక్టర్ అశోక్ ను శాలువతో సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్ర జాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో శ్రీ ఆయుష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డా.చక్రపాణి సీఈఓనాగరాజు మదర్ గుడ్ ఫౌండేషన్ ఛైర్మన్,డా.శం కర్ జనరల్ సెక్రటరీ పాండాల శ్రీనివాస్ గౌడ్ సుధాకర్ తదితరులు పాల్గొని డాక్టర్. అశోక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## బోనాల వేడుకల్లో నిబంధనలు తప్పనిసరి

- శంకర్ పల్లి సీఐ రుద్వీర్ కుమార్ వార్నింగ్
- అల్లరి మూకలపై ఉక్కుపాదం
- మద్యం, అసాంఘిక చర్యలకు కఠిన చర్యలు
- వదంతులు సృష్టించినా కేసులు తప్పవు
- శాంతియుత బోనాలకు పోలీసుల ప్రత్యేక నిఘా

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 06 :**



శంకర్పల్లి మండలంలో బోనాల వేడుకలను పురస్కరించుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఎలాంటి రాజీ ఉండదని శంకర్పల్లి సీఐ రుద్వీర్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక అయిన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసిన ట్లు వెల్లడించారు. శోభాయాత్రలు, ఊరేగింపులు, ఆలయాల కార్యక్రమాలు పోలీసుల అనుమతి, సూచనల మేరకే నిర్వహించా లని సీఐ రుద్వీర్ కుమార్ హెచ్చరించారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించ డం, ట్రాఫిక్కు అంతరాయం కలిగించడం, అధిక శబ్దంతో ప్రజలను ఇబ్బంది పెట్టడం, ప్రమాదకర విన్యాసాలకు పాల్పడడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పండుగ పేరుతో మద్యం సేవించి అల్లర్లు సృష్టించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, వదంతులు, రెచ్చగొట్టే పోస్టులు, మత సామ రస్యాన్ని దెబ్బతీసే సందేశాలు వ్యాప్తి చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ రుద్రర్ కుమార్ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే మహోత్సవమని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం లో పండుగను విజయవంతం చేయాలని సీఐ రుద్వీర్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజల భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు, నిరంతర నిఘా కొనసాగుతుందని, చట్టాన్ని అతిక్ర మించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

### ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్

## వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో

- వర్షపు నీటి సంరక్షణపై అవగాహన – నీటి నిల్వ గుంతల ప్రదర్శన
- ముఖ్యఅతిథులుగా పాల్గొన్న గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ నుకం రాజు ముదిరాజ్

**మంచాల వెలుతురు ఆగస్టు 06:.**



మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం అనుబంధ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు రావెప్ ఏడిఎస్ ఇన్‌చార్జ్ డా.సి.హె చ్ స్నేహలత అసిస్టెంట్ ప్రొఫెసర్ మవనరుల నిర్వహణ మరియు వినియోగదారుల శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన నీటి నిల్వగుంతల ప్రదర్శన గ్రామపంచాయతీ కార్యాలయంలో వర్షపు నీటిసంరక్షణ మరియు నీటినిల్వ గుంతల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమం ద్వారా వర్షపు నీటిని వృథాకాకుండా భద్రపరచ డం భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించడం మరియు నీటి కొరతను తగ్గించడంలో నీటినిల్వ గుంతల ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు విద్యార్థులు వర్షపు నీటిని సక్రమంగా సేక రించి భూమిలోకి ఇంకే లా చేసే విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు అలాగే ప్రతిఇంటి వద్ద వ్యవసాయ పొలాల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నీటినిల్వ గుంతలను ఏర్పాటుచే యడం వల్లకలిగే ప్రయోజనాలను రైతులకు , గ్రామప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటిశోభా కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ కలిసి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతిగ్రామం లో వర్షపు నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా అమలు చేయడం ద్వారా భవిష్యత్తు తరా లకు నీటి వనరులను కాపాడవచ్చని తెలిపారు రైతులుకూడా ఈకార్యక్రమాన్ని అభినందిస్తూ త మ పొలాల్లో వర్షపు నీటి సంరక్షణ పద్ధతులను అమలు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ ఆరుట్ల గ్రామ మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ గ్రామపంచాయతీ వార్డుసభ్యుడు కొండిగారి శ్రావణ్ ఇందిరమ్మకమిటీ సభ్యుడు కోరే బాబు గ్రామస్తులు చిందం రఘుపతి రావుల బీరయ్య రావుల పర్వతాలు ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధార ఆరోపణలు

- వంగపల్లి గ్రామ సర్పంచ్ వగ్గు రవళి రాణా ప్రతాప్

**యాదగిరిగుట్ట , ఆగస్టు 06 (వెలుతురు) :**



వంగపల్లి గ్రామంలో తాము పెద్ద ఎత్తున చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక , వంగపల్లి గ్రామాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్న తమ కృషిని చూసి జీర్ణించుకోలేక గొంగిడి రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి తమపై లేనిపోని నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నారని వంగపల్లి గ్రామ సర్పంచ్ వగ్గు రవళి రాణా ప్రతాప్ అన్నారు. గురువారం వంగపల్లి గ్రామంలో వారు స్థానిక వార్డు మెంబర్లు, నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పైన రాజశేఖర్ రెడ్డి చేసిన ఆరోపణలు అసత్య ప్రచారమని తేలిపోయింది అని అన్నారు. ఎందుకంటే తాము సర్వేనెంబర్ (122) లో చెట్లు నాటుతుంటే, ఆయన (121వ) సర్వే నెంబర్ గురించి మాట్లాడుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఏ ఆధారాలు లేకుండా ఆయన మాట్లాడిన మాటలు తక్షణమే బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల సమక్షం లో ఆయన క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తాము రాజశేఖర్ రెడ్డి నీ 30 లక్షల రూపాయలు ఇవ్వమని డిమాండ్ చేసినట్లు ఆయన వద్ద ఏదైనా ఆధారాలు కానీ, ఫోన్ కాల్స్ లేదా ప్రత్యక్షంగా మాట్లాడిన ఏ ఆధారాలు ఉన్న వాటిని చూపించాలని అన్నారు. లేకపోతే ఆయన బహిరంగంగా ప్రజల సమక్షంలో క్షమాపణ చెప్పాలని అన్నారు. తమపై నిరోధారమైన లేనిపోని ఆరోపణలు చేసిన విషయంపై యాదగిరిగుట్ట పోలీస్టేషన్ సీఐ భాస్కర్ రావు కు ఫిర్యాదు చేసామని చెప్పారు. 122 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి 17 గుంటలు ఉండగా, అందులో ఆరు గుంటలు రోడ్డు విస్తరణలో పోయిందని, మిగిలిన 11 గుంటల భూమిలో తాము ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటించామని అన్నారు. వాటిని రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఎలాంటి సమాచారం లేకుండా తొలగించారని అన్నారు. ఆయన ప్రభుత్వ భూమి నుండి వెంచర్ కు బాట వేసుకోవడం నిబంధనలకు విరుద్ధమని , ఈ విషయమై తాము ఎన్నిసార్లు గ్రామపంచాయతీకి పిలిపించినా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వలేదని అన్నారు . ప్రభుత్వ భూమిలో నాటిన మొక్కలు తొలగించడమే కాకుండా , తాము 30 లక్షల రూపాయలు డిమాండ్ చేశామని తమపై నిరాధారమైన ఆరోపణలు చేసిన రాజశేఖర్ రెడ్డి ఆధారాలు ఉంటే చూపాలని డిమాండ్ చేశారు. తాము దళితులం అయినందునే ఈ విధంగా కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నాలుగో వార్డ్ సభ్యుడు కె వినోద్ కుమార్, నాయకులు రేగు సిద్దిరాములు, రవి , మల్లేష్ తదితరుల తోపాటు గ్రామ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత – పిల్లల భవిష్యత్తుకు భరోసా

- ఆకలి ఉన్న కుటుంబానికి అందించే ప్రతి సహాయం... వారి జీవితంలో ఒక ఆశాకిరణం

**రామన్నపేట ఆగస్టు 06 (వెలుతురు) :**



మన ఆపద్బాంధవుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసర సరుకుల పంపిణీ రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన ఉంద్రాతి వెంకన్న నాలుగు రోజుల క్రితం పాముకాటుకు గురై మృతి చెందడంతో, కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మన ఆపద్బాంధవుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు.మనం తినే అన్నం ముద్దలో ఒక మెతుకు పేదవారికి సహాయం చేయాలి. మూడు పొయ్యి రాళ్ల మీద నాలుగు మెతుకులు ఉడికించాలనే లక్ష్యంతో ఆకలి లేని సమాజం కోసం అనే ఆశయంతో ఏర్పడిన మన ఆపద్బాంధవుల ఫౌండేషన్‌కు చెందిన వెయ్యి మంది సభ్యుల సహకారంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ ముఖ్య సభ్యులు నీలం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మృతుడు ఉంద్రాతి వెంకన్న కుటుంబానికి 50 కేజీల బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు.నీలం శేఖర్ మాట్లాడుతూ,"ఆకలి ఉన్న కుటుంబానికి అందించే ప్రతి సహాయం.వారి జీవితంలో ఒక ఆశాకిరణం అలాంటిది కుటుంబంలో కెపెద్దదిక్కును కోల్పోయి, ఎలాంటి జీవనాధారం లేక నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మన ఆపద్బాంధవుల ఫౌండేషన్ అండగా నిలుస్తోందన్నారు. ఇప్పటివరకు సుమారు రూ.30 లక్షల విలువైన సహాయాన్ని 1,500 కుటుంబాలకు వివిధ రూపాల్లో అందించినట్లు తెలిపారు.మునిపంపుల గ్రామానికి చెందిన ఉంద్రాతి వెంకన్న కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని, కుటుంబ పెద్దను కోల్పోవడంతో పని చేసే వారు లేక జీవనాధారం కష్టంగా మారిందని తెలిపారు. ఇంటి వసతులు, ఇతర కనీస అవసరాలు కూడా సరిగా లేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చిన్న పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ఈ కుటుంబానికి మరింత సహాయం అవసరమని, మానవతా దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయాన్ని అందించాలని నీలం శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బాదే చంద్రశేఖర్, వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్, ఉంద్రాతి నరసింహ, మిత్రులు కానుకుంట్ల ఉపేందర్, గౌస్, వనం నరేష్, మోహన్, ముత్యాలు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**తహసిల్దార్ పి శ్రీనివాసరావు**

**నూతనకల్ ఆగస్టు6 (వెలుతురు) :**



మండల పరిధిలోని మేడిగూడ రెవిన్యూ భూముల రీ సర్వే గురించి గురువారం మిర్యాల గ్రామం లో గ్రామసభ నిర్వహించారు అనంతరం బిక్కుమల్ల మరియు మాచనపల్లి తదితర రెవెన్యూ గ్రామాలలో భూముల రీ సర్వే గురించి అవగాహన సదస్సు నిర్వహించారు రీ సర్వే వలన కలిగే ఉపయోగాలను మరియు భూతగాదాలు లేకుండా భూ సరిహద్దులను నిర్ణయించి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తాసిల్దార్ పి శ్రీనివాసరావు తెలిపారు. అందరూ రైతులు మరియు ప్రజలు కూడా రి సర్వేకు సహకరించాలని తద్వారా ప్రతి రైతు భూమికి భూధార్ నెంబరు తో కూడిన ల్యాండ్ పార్సిల్ మ్యాప్ కూడా సర్వే పూర్తి అయిన తదుపరి కేటాయించబడునని వారు వివరించారు. రైతులందరూ కూడా ఇట్టి రీ సర్వేను ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ లు అనంతుల శ్రీనివాస్ గౌడ్, మమతా అను రెడ్డి, మండల సర్వేయర్, ఆర్ ఐ, జిపిఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమం

**రామన్నపేట ఆగస్టు 06 (వెలుతురు) :**



తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్త పల్లి జయశంకర్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్నమంజుల మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి ఎంతో కృషి చేశారని, తెలంగాణ సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి గణనీయమైనదని అన్నారు. అకడమిక్ కోఆర్డినేటర్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ డి. కిషన్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా, వైస్ ఛాన్సలర్ గా ఒకవైపు తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే మరొకవైపు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తన రచనల ద్వారా ఉపన్యాసాల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించారని అన్నారు. విశాలాంధ్ర ఏర్పాటులోనే కుట్ర దాగి ఉందని, ఆ కుట్రను సవివరంగా తెలియజేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే ఇక్కడి నీళ్లు, నిధులు, ఉద్యోగాలు ఇక్కడి ప్రజలకు అందుతాయని చెప్పారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి జీవితాంతం కృషి చేసి తెలంగాణ రాకముందే ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. లక్ష్మీ నీలిమ, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. వెంకటేశ్వర రావుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాశం సత్తి రెడ్డి పుట్టినరోజున అన్నదానం

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 06:**



నకిరేకల్ నియోజకవర్గం బి ఆర్ స్ నాయకులు పాశం సత్తిరెడ్డి పుట్టినరోజున సందర్భంగా నిరుపేదల ఆకలి నిలయం అయిన మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 517 రోజున, నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు బిక్షాటన చేసేవారికి 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. గత 12 సంవత్స రాలుగా జనం మధ్యన ఉండి ప్రజాసమస్యలను తెలుసుకునే వ్యక్తి,ఎవ్వరు ఆపద లో వున్నా ఆదుకునే వ్యక్తి,ఏడవెల్లి వాస్తవ్యులు సత్తి రెడ్డి తను మాట్లాడుతూ ఈ సంస్థ ను ఎన్నో రోజులగా చూస్తున్న ప్రతిరోజు 100మందికి ఉచిత భోజనంని అందించటం చాలా గోప్ప విషయం, భగవంతుని రూపం ఎంతో నిష్ట నిబద్దత కలిగినవ్యక్తి ధైద నాగరాజు. ఈ సంస్థ కు నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు. నా పుట్టినరోజు ఇక్కడ ఇంత మంది నిరుపేదల ఆకలిలో జరుపుకోవడం చాలా సంతోషకరంగామైన విషయం ఇది అని తెలిపారు. కార్యక్రమంలో రావుల శ్రీను, బైరోజు విశ్వారూప చారీ,రూపాని సాయి బాబా, జానీ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో వ్యక్తి మృతి

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 06:**



రామన్నపేట మండలం, దుబ్బాక గ్రామానికి చెందిన రేవనాల ఐలయ్య (46) ఆకస్మికంగా అస్వస్థతకు గురై మృతి చెందిన సంఘటనకు సంబంధించి రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. మృతుడి భార్య రేవనాల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 05-08-2026 తేదీన సాయంత్రం సుమారు 4:30 గంటలకు ఆమె తన భర్త రేవనాల ఐలయ్య మరియు కుమార్తె శివమణితో కలిసి దుబ్బాక రోడ్డులో ఉన్న తమ వ్యవసాయ పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు పూర్తి చేసి సాయంత్రం 5:00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చారు. అదే రోజు రాత్రి భోజనం చేసిన అనంతరం నిద్రకు సిద్ధమవుతున్న సమయంలో రేవనాల ఐలయ్య ఒక్కసారిగా నేలపై పడిపోయి. నోటి నుండి నురుగు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే రామ న న్నపేట ఏరియా ఆ సుప త్రికి రాత్రి 10:30 గ ంట ల కు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు చికిత్స అందించినప్పటికీ, రాత్రి 11:00 గంటలకు ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

# చల్మెడ –కోతులారం రోడ్డుకు మరమ్మతులు చేయాలని వినతి

**మునుగోడు, ఆగస్టు6 (వెలుతురు) :**

మండల పరిధిలోని చల్మెడ గ్రామం స్టేజ్ నుంచి కోతులారం వెళ్లే బీటీ రహదారిని వెంటనే మరమ్మతు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, యువకులు నల్గొండ జిల్లా పంచాయతీరాజ్ సివిల్ ఇంజినీర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడారు.సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రహదారికి అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో కంకర తేలి అధ్వానంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సమస్యను పరిశీలించిన సివిల్ ఇంజినీర్ రహదారిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి,మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో సర్పంచ్ బండమీది యాదయ్య, ఉపసర్పంచ్ అవిశెట్టి మల్లేష్,పగిళ్ల సతీష్ కుమార్,దొంతరగోని రాజు,కట్ట దశరథ, గాదెపాక సుధాకర్, గాదెపాక సైదులు, గుండెబోయిన శ్రీరాములు,తలకొప్పుల గౌరీశంకర్ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 06:**



రోజు రోజు కు మారుతున్న సాంకేతికతతో సెల్ ఫోన్లు మనిషి జీవనంలో భాగమయ్యాయి..డిజిటల్ క్లాసెస్ తో పాటు సెల్ఫోన్ల ఉపయోగం ఎక్కువగా ఉండడంతో విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే కంటి సమస్యలతో బాధపడుతున్నారు.. పాఠశాల వయసులోనే కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థిని విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు.. చౌటుప్పలోని లక్కారంలో మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో గురువారం రోజున ఉచిత కంటి వైద్య రివ్యూ శిబిరం నిర్వహించారు... ఈ వైద్య రివ్యూ శిబిరంలో జులై 4న చౌటుప్పల్ మండలం చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికై కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి మరోమారు డాక్టర్లు ఆపరేషన్ చేయించుకున్న కళ్ళను పరిశీలించారు...ఈ ఉచిత రివ్యూ వైద్య శిబిరంలో చౌటుప్పల్ పట్టణానికి చెందిన పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు 200 మంది వరకు తమ కండ్లను పరీక్షించుకున్నారు... డిజిటల్ క్లాసుల ద్వారా బోధన ఇండ్లలో సెల్ ఫోన్లు ఎక్కువగా చూడటం వల్ల కంటి రెటీన పై ఒత్తిడి తీవ్రంగా పడుతుండడంతో కళ్ళు మస్కబారి పోవడం లాంటి చిన్న చిన్న సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు... కండ్లను పరిశీలించిన డాక్టర్లు విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ అవసరం ఉన్నవారికి కళ్ళజోళ్లను ఉపయోగించాలని చెప్పారు.

# కల్లుగీత కార్మికుల యాత్రకు చిరుమర్తి సంఘీభావం

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 06:**



నకిరేకల్ నియోజకవర్గం మీదుగా కొనసాగుతున్న రాష్ట్ర కల్లుగీత కార్మికుల చైతన్య యాత్రకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.ఎన్నికల హామీల ప్రకారం కల్లుగీత కార్మికులకు నెలకు రూ.4,000 పింఛన్, ప్రమాద మరణ పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం, వన సంరక్షణతో పాటు వారి ఉపాధి అభివృద్ధికి అవసరమైన నిధులు అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ.60 వేల నుంచి రూ.5 లక్షలకు పెంచి, ప్రమాదం జరిగిన కొద్ది రోజుల్లోనే బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమలులో ఉండేదన్నారు. ప్రస్తుతం ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు రూ.20 కోట్లకు పైగా ఎక్స్‌గ్రేషియా బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోందని, దీంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. జిల్లాలో దాదాపు 25 వేల మంది కల్లుగీత కార్మికులు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్న చిరుమర్తి లింగయ్య, ఎన్నికల హామీల మేరకు వెంటనే రూ.4 వేల పింఛన్, రూ.10 లక్షల ప్రమాద పరిహారం అమలు చేయడంతో పాటు వన సంరక్షణ, ఉపాధి అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేద కుటుంబానికి అండగా పగిళ్ల రాము.. రూ.60 వేల CMRF చెక్ అందజేత

**మునుగోడు, ఆగస్టు 06 (వెలుతురు):**



పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ BRS నాయకులు పగిళ్ల రాము మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. పులిపలుపుల గ్రామానికి చెందిన యిరిగిదిండ్ల ఇద్దయ్య,తండ్రి మారయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా మంజూరైన రూ.60,000/- చెక్కును పగిళ్ల రాము ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు.అవసరాల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించడంలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పగిళ్ల రాము తెలిపారు.ఈ కార్యక్రమంలో BRS నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతికి మేయర్ శ్రీనివాస్ ఘన నివాళి

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 06:**

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, మార్గదర్శకులు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకిత భావంతో కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే తన జీవిత ధ్యేయంగా భావించి, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడిగా జయశంకర్ గారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన



అందించిన సేవలు భావితరాలకు ఆదర్శప్రాయమని మేయర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగల పవన్, గొట్టిముక్కల వెంకట రమణ, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీ రామోజు రవీంద్రాచారి, శ్రీమంతుల సదాశ్రీ, తిప్పారపు శ్రీనివాస్, గద్దె జగదీశ్వరాచారి, కట్ట రవీందర్, కనపర్తి సుధాకర్ పాల్గొన్నారు.

# AI యుగంలో క్షుద్ర పూజల రాజకీయాలు హాస్యాస్పదం

- **హరీష్‌రావుపై కాంగ్రెస్ ఆరోపణలు నిరాధారం...**
- **ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న క్షుద్ర పూజల ఆరోపణలు పూర్తిగా నిరాధారమని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రపంచం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)తో వేగంగా అభివృద్ధి చెందుతుంటే, కాంగ్రెస్ నాయకులు ఇంకా క్షుద్ర పూజలు, చేతబడి వంటి మూఢనమ్మకాలపై రాజకీయాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూలిపోవాలని హరీష్‌రావు క్షుద్ర పూజలు చేయించారని ఆరోపించడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్‌తో పాటు ఇతర నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ప్రజల సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి, ఎన్నికల హామీల అమలుపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.రాజకీయాల్లో విమర్శలు వాస్తవాలు, ఆధారాలపై ఉండాలని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిజంగా ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందుంచాలని, లేకుంటే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన



సమయంలో క్షుద్ర పూజల పేరుతో రాజకీయాలను దిగజార్చడం తగదని ఎమ్మెల్యే మాణిక్‌రావు హితవు పలికారు.ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం.. బాలల రక్షణే ప్రథమ ప్రాధాన్యత



**తిమ్మాపూర్ వెలుతురు ఆగస్టు 06:**

తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శోభారాణి అధ్యక్షతన గురువారం "గ్రామ బాలల పరిరక్షణ కమిటీ" సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో బాలల సంక్షేమం, భద్రతకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించి, అధికారులకు, కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు.0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు మెరుగైన రక్షణ, సంరక్షణ సేవలను అందించడం. సెమీ-అర్బన్ ప్రాంతాలు మరియు అనాథ (ఆర్ఫన్) పిల్లల సమగ్ర డాటా సేకరణ చేపట్టడం. బాల్య వివాహాలు జరగకుండా కట్టడి చేయడం., గ్రామంలో బాల కార్మికులు భిక్షాటన చేయించే పిల్లలు ఎవరూ లేకుండా చూడటంతో పాటు, బడి బయట ఉన్న (డ్రాప్-అవుట్) పిల్లలను మళ్లీ బడిలో చేర్పించేలా గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత, పల్లె దవాఖాన డాక్టర్ జవేరియా, ప్రధానోపాధ్యాయులు ఉమా, అంగన్వాడీ టీచర్ అరుంధతి, ఆశా కార్యకర్తలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏ, జిపిఎఫ్ బకాయిలను వెంటనే ప్రకటించాలి

- **తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్**

**చిన్న శంకరంపేట్, వెలుతురు ఆగస్టు 6:**

తపస్ చిన్న శంకరం పేట్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్,శ్రీహరి ఆధ్వర్యంలో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని వివిధ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ డిఏ,జిపిఎఫ్ లను చెల్లిస్తామని చెప్పి, ఇప్పటికీ చెల్లించక పోవడం బాధాకరమని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒకేసారి 38 శాతం కరువు భత్యాన్ని ప్రకటించిందని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వము కరువుభత్యం ప్రకటన దృష్టిలో పెట్టుకొని ,ఉపాధ్యాయుల ఆవేదనను పరిగణలోకి తీసుకొని ,పెరుగుతున్న నిరంతర నిత్యావసర ధరలను పరిగణలోకి తీసుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పెండింగ్ ఉన్న ఆరు డి ఏ లను, జిపిఎఫ్ బకాయిలను ఒకే మొత్తంలో ప్రకటించాలని, జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, పిఆర్సి ప్రకటించి వెంటనే అమలు చేయాలని, హెల్త్ కార్డు వెంటనే అన్ని కార్పొరేట్ హాస్పిటల లో అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మీర్జా పల్లి ప్రధాన ఉపాధ్యాయురాలు పుష్ప వేణి, తపస్ నాయకులు



శ్రీకాంత్ రెడ్డి, మనీష్ రెడ్డి, మంగరాణి, ఉపాధ్యాయులు విజయ లక్ష్మి , శ్రీ లక్ష్మి , సమీనా, శ్రీనివాస్, వెంకట రమణ రావు, రాజేశ్,బుదయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సర్కా కొత్త పెన్షన్ నిబంధనలు పేదలకు శాపమే

- **వెంటనే సవరణలు చేయాలి**
- **బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ డిమాండ్**

**శంకరపట్నం వెలుతురు ఆగస్టు 06:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ అర్హతల నిబంధనలు పేదలు, వృద్ధులు, వితంతు మహిళలు , నిజమైన అర్హుల ప్రయోజనాలను దెబ్బతీ(సే విధంగా ఉన్నాయని భారతీయ జనతా పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.ప్రత్యేకంగా 70 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం అత్యంత అన్యాయమైన నిర్ణయమని, 57 సంవత్సరాల వయస్సు దాటిన ఎంతో మంది పేద వృద్ధులు పని చేయలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాబట్టి వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. వితంతు మహిళలకు 40 సంవత్సరాల వయోపరిమితి విధించడం పూర్తిగా అన్యాయమని, భర్తను కోల్పోయిన మహిళ ఏ వయస్సులో ఉన్నా ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ఎలాంటి వయోపరిమితి లేకుండా అర్హులైన ప్రతి వితంతు మహిళకు పెన్షన్ అందించాలని కోరారు.ప్రభుత్వం ప్రకటించిన ఇతర అర్హత నిబంధనలను కూడా పునఃసమీక్షించి, నిజమైన పేదలకు న్యాయం జరిగేలా తక్షణమే సవరణలు చేయాలని డిమాండ్



చేశారు. ప్రజల విజ్ఞప్తులను ప్రభుత్వం ప ట్టించుకోకపోతే, ఈ అన్యా యమైన నిబంధనలను ఉపసంహరించుకోక పోతే, భారతీయ జనతా పార్టీ శంకరపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతుల్లో ధర్నాలు, నిరసనలు నిర్వహించి ప్రజల తరపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి

- **ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త, మహోన్నత మేధావి, ఉద్యమ తాత్వికుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం, జీవితాంతం చేసిన త్యాగం, ఉద్యమానికి అందించిన దిశానిర్దేశం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలను భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ నాయకత్వంలో సాకారం చేసుకున్నామని



ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవ పరిరక్షణ దిశగా జయశంకర్ సార్ చూపిన మార్గంలోనే బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ముందుకు సాగుతోందని అన్నారు.జయశంకర్ సార్ ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి శిశువుకు తొలి ఆహారం తల్లిపాలే

- **ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించాలి...**
- **సర్పంచ్ వార్ల ప్రభావతి...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

ప్రతి శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే అత్యంత విలువైన తొలి ఆహారమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించాలని గ్రామ సర్పంచ్ వార్ల ప్రభావతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వ హించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం వల్ల అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. శిశువు పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా అందించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించి, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది వేస్తాయని వివరించారు.ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర



ఆహారం లేదా నీరు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడటంతో పాటు తల్లి-శిశువు మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, గ్రామ సర్పంచ్ వార్ల ప్రభావతి, పంచాయతీ కార్యదర్శి సల్మా, అంగన్‌వాడీ ఆయా, గ్రామ మహిళలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# గంగ్వార్ చౌరస్తా వద్ద దెబ్బతిన్న రహదారిని శాశ్వతంగా పునర్నిర్మించాలి

- **ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు...**
- **బీజేపీ నాల్కల్ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ మోడీ**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్-బీదర్ ప్రధాన రహదారిపై గంగ్వార్ చౌరస్తా వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారిని తక్షణమే శాశ్వతంగా పునర్నిర్మించాలని బీజేపీ నాల్కల్ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ మోడీ డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ నాయకులతో కలిసి ఆయన దెబ్బతిన్న రహదారిని పరిశీలించి, అక్కడి పరిస్థితులను స్థానిక ప్రజలతో కలిసి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మల్లేష్ గంగ్వార్ మోడీ మాట్లాడుతూ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలు ప్రతిరోజూ ఈ ప్రధాన రహదారినే వినియోగిస్తున్నాయని తెలిపారు. భారీ వర్షాల కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిని, అనేక చోట్ల భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, అత్యవసర సేవల వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సంబంధిత ఆర్అండ్‌బీ (R&B) అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వత



పరిష్కారంగా రహదారిని పూర్తిగా పునర్నిర్మించాలని ఆయన కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు కూడా స్పందించి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రభాకర్, నర్సింలు, వేణుగోపాల్ రెడ్డి, అరవింద్, మహేష్ పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు: సీడీపీఓ కవిత

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 06:**

కరీంనగర్ పట్టణ ప్రాజెక్టు పరిధిలోని కోతిరాంపూర్ సెక్టార్ లక్ష్మీనగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం 'అమ్మ మాట - అంగన్వాడీ బాట' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నేటి నుంచి అంగన్వాడీ కేంద్రాలు అధికారికంగాపునఃప్రారంభించబడ్డాయని శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి కవిత తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో విద్యను బోధిస్తున్నామని చెప్పారు. ప్రీ-స్కూల్ కార్యకలాపాల వలన పిల్లల్లో మేధో శక్తి అభివృద్ధి చెందుతుందని, మంచి అలవాట్లు, తోటి పిల్లలతో కలిసిమెలిసి ఉండే తత్వం అలవడతాయని పేర్కొన్నారు. అంగన్వాడీలలో కొత్త పాఠ్యప్రణాళిక (కరిక్యులం) అందుబాటులోకి వచ్చిందని, ప్రస్తుతం కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్, 38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి-సత్యనారాయణ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలలో కొత్త పిల్లల నమోదు కోసం తమ



వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమ ముగింపులో ఐదేళ్లు నిండిన చిన్నారులకు విద్యారంభ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ కవిత, స్థానిక కార్పొరేటర్లు మాసం గణేష్, దేవసాని సరస్వతి-సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆర్‌పీలు , ఏఎన్ఎం , పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు

- డా. పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఈరోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, సికింద్రాబాద్లో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త, మేధావి ప్రొఫెసర్ జయశంకర్ గారు , తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, అభివృద్ధి, స్వాభిమాన సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలియజేశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను, గణాంకాలతో, పరిశోధనలతో, వాస్తవ ఆధారాలతో వివరించి ఉద్యమానికి మేధో బలాన్ని అందించారని చెప్పారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికి తన జీవితం అంకిత చేసిన మహానుభావుడని కొనియాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు, యువతకు వారి రచనలు ఎంతో ఉపయోగపడి నవని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్య మరియు ఆరోగ్య శాఖలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆరోగ్య తెలంగాణ



దిశగా మార్పు చెందుతుందని అన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కార్యక్రమంలో డా. చల్లా దేవి, జిల్లా టీబి అధికారి,డా. అనిత అదనపు జిల్లా వైద్యాధికారి, డా. శ్రీధర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సరస్వతి, డా. సాయి బాబా, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రియాంక, మలేరియా అధికారి ఆంజనేయులు,కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘన నివాళి

**సైబరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నేడు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ ఐపీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఆయన సిద్ధాంతాలు, ప్రజల పట్ల ఉన్న అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసు కుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫె



సర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# నిధుల కోసమే సీఎం ఢిల్లీ టూర్

- కేటీఆర్ విమర్శలు నిరాధారం: ఆది శ్రీనివాస్
- సీఎం పర్యటనపై కేటీఆర్ చేసిన విమర్శలను తిప్పికొట్టిన ప్రభుత్వ విప్
- కేంద్రాన్ని కలవకపోతే రాష్ట్రానికి నిధులు ఎలా వస్తాయని ప్రశ్న
- బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారిన విషయాన్ని గుర్తుచేసిన ఆది శ్రీనివాస్
- ప్రజల ప్రయోజనాల విషయంలో సీఎం రాజీపడరని వ్యాఖ్య
- ఓటమిపై సమీక్ష చేయకుండా విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై ఆరోపణ
- కేటీఆర్ వ్యాఖ్యలు రాజకీయ నిరాశ ఫలితమేనని విమర్శ

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**

రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు రాబట్టడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సీఎం పర్యటనపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలను ఆయన గురువారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఖండించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలవడానికి ఢిల్లీకి వెళ్లడం సహజ




మేనని, నిధుల కోసం అక్కడికి వెళ్లకపోతే ఇంకెక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు.కేటీఆర్‌కు నెహ్రూ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని ఆది శ్రీనివాస్ అన్నారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీగా ప్రకటిస్తూ బీఆర్ఎస్‌గా మార్చింది ఆ పార్టీ నాయకత్వమేనని గుర్తు చేశారు. ఢిల్లీలో పార్టీ కార్యకలాపాల కోసం కోట్ల రూపాయలతో కార్యాలయం ఏర్పాటు చేసుకున్న విషయాన్ని మర్చిపోయి ఇప్పుడు జాతీయ రాజకీయాలపై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.తెలంగాణ పేరు, రాష్ట్ర ప్రయోజనాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. నీళ్లు, నిధులు, నియామకాల వంటి ప్రధాన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎలాంటి రాజీ పడరని స్పష్టం చేశారు.అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు గడిచినా బీఆర్ఎస్ తన ఓటమికి గల కారణాలను విశ్లేషించుకోలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. ప్రజల తీర్పును అర్థం చేసుకోకుండా కేటీఆర్ నిరాశతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## కరీంనగర్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం – రాష్ట్ర ఉన్నతాధికారులతో మేయర్ కొలగాని శ్రీనివాస్ విస్తృత స్థాయి సమావేశాలు

- సీడీఎంఏ, ప్రధాన కార్యదర్శి, డీటీసీపీ, ఈఎన్‌సీ అధికారులకు నగర అభివృద్ధి ప్రణాళికలపై వినతులు

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 06:**

కరీంనగర్ నగరాన్ని ఆధునిక, ప్రణాళికాబద్ధమైన, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కలిగిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు హైదరాబాద్‌లోని మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయాల్లో రాష్ట్ర ఉన్నతాధికారులతో వరుసగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (CDMA) డా. టి.కె. శ్రీదేవి, IAS గారితో పాటు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (DTCP), ఇంజినీర్-ఇన్-చీఫ్ (ENC) తదితర ఉన్నతాధికారులను కలిసి కరీంనగర్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.మేయర్ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు అవసరమైన ప్రత్యేక నిధులు, పరిపాలనా అనుమతులు, సాంకేతిక సహకారం అందించాలని కోరారు.సమావేశంలో ముఖ్యంగా నగరంలోని ఆర్ & బీ రోడ్లకు అత్యవసర ప్యాచ్‌వర్క్, పునరుద్ధరణ పనులు, తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేయడం, అప్రోచ్ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం, విలీన గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు, వీధి దీపాలు, పారిశుధ్య వసతులు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ విస్తరణ, లోతట్టు ప్రాంతాల్లో వరద నివారణ చర్యలు, స్మార్ట్ సిటీ మరియు యూఐడీఎఫ్ పనులను వేగవంతం చేయడం, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ సుందరీకరణ వంటి అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించిన మేయర్, ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అక్రమ నిర్మాణాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భవిష్యత్ నగర విస్తరణను దృష్టిలో ఉంచుకొని సమగ్ర మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డీటీసీపీ అధికారులను కోరారు.ఇంజనీరింగ్ విభాగంలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ ఇంజనీర్ తదితర



ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, అభివృద్ధి పనుల అమలు వేగవంతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సిబ్బందిని నియమించాలని ఈఎన్‌సీ దృష్టికి తీసుకెళ్లారు.విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అక్కడ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశాన వాటికలు, విద్యుత్ వీధి దీపాలు వంటి సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఆధునిక ట్రాఫిక్ నిర్వహణ చర్యలకు అవసరమైన అనుమతులు, నిధులు అందించాలని కూడా మేయర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరిన మేయర్, నగర అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి త్వరిత గతిన ఆమోదాలు మంజూరు చేయాలని అధికారులను అభ్యర్థించారు.మేయర్ సమర్పించిన ప్రతిపాదనలను అధికారులు సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రాధాన్యతా పనులను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశాలు కరీంనగర్ నగర భవిష్యత్ అభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని, ప్రజల ఆశలకు అనుగుణంగా అన్ని శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నట్లు మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు తెలిపారు.

## కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సాయిని మల్లేశం గారికి మేయర్ కొలగాని శ్రీనివాస్ శుభాకాంక్షలు

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 06:**

కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గౌరవ శ్రీ సాయిని మల్లేశం గారిని నేడు పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు సహచర బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, సోమిరెడ్డి వేణు, భూపతి రవీందర్, తోట అనిల్ ,మేకల వెంకటేష్, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, బీజేపీ నాయకులు



ముజీబ్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

- జయశంకర్ ఆశయాలే తెలంగాణకు మార్గదర్శకం...
- నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్...
- కార్యక్రమంలో పాల్గొన మున్సిపల్ కమీషనర్, సిబ్బంది...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 06 :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు సిద్ధాంతపరమైన బలమైన పునాది వేసిన గొప్ప మేధావి ఆయన అని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాల ను ముందుకు తీసుకెళ్లడం అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వివిధ వార్డుల



కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బెంగళూరులో జరిగే 11వ జాతీయ మహాసభ చరిత్రలో నిలిచిపోతుంది

- ఈ సభ ద్వారా బీసీల ఐక్యతను దేశవ్యాప్తంగా చాటుదాం
- మా వాటా మాకు దక్కేవరకు దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరిస్తాం.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

బీసీల వాటా బీసీలకు దక్కేవరకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బీసీలను ఏకం చేసి దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరిస్తామని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఆగస్టు 7న బెంగళూరులో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు. ఈ సభ ద్వారా బీసీల ఐక్యతను దేశవ్యాప్తంగా చాటి చెబుతా




మన్నారు.మండల్ సిఫారసులను అమలు చేస్తున్నట్టు పార్లమెంటులో ప్రకటించిన ఆగస్టు 7న ప్రతి సంవత్సరం దేశంలోని 29 రాష్ట్రాల బీసీలను ఏకం చేస్తూ జాతీయ ఓబీసీ మహాసభలను దేశంలోని అన్ని రాష్ట్రాలలో నిర్వహిస్తూ వస్తున్నామని అందులో భాగంగానే ఈనెల ఏడో తేదీన బెంగళూరులోని సిటీ యూనివర్సిటీలో ఉన్న జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో జాతీయ ఓబీసీ 11వ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు లింగంగౌడ్ తెలిపారు.

## సచివాలయంలో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సచివాలయ ప్రాంగణంలోని నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహిం చారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ సచివాలయం ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా సచివాలయ సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడు





కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బోనాల పండుగ రాష్ట్ర ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

## బోనాల మహోత్సవ వేళ ఆలయాల సందర్శనలో స్థానిక మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 06:**

బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారు డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పండుగకు ముందే ఆలయాల పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీసీ ప్యాచ్ పనులు, రహదారుల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, గల్లీల్లోని గుంతల పూడ్చివేత వంటి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయించారు.అదేవిధంగా ఆలయ కమిటీలకు చెక్కులను అందజేసి, ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఇంకా అవసరమైన ప్రాంతాల్లో కూడా



లైట్లు ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసి, సుమారు 500 ఎల్ఈడీ వీధి దీపాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. విట్టల్ వాడి ఆలయం వద్ద స్థానికులు తెలిపిన సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల కు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పోతరాజు శంకర్, ప్రియారాజ్ తదితర నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# నైనీ గని నుంచి సింగరేణికి తొలి బొగ్గు రైలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం!
- సింగరేణి చరిత్రలోని మరో చారిత్రాత్మక ఘట్టం
- ఒడిశా నుంచి 1,131 కిలోమీటర్లు ప్రయాణించి రైలు
- 59 బాక్స్ వ్యాగన్లలో 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు
- అనుమతుల సాధన కోసం భట్టి ప్రత్యేక చొరవ
- 2025 ఏప్రిల్‌లో వర్చువల్‌గా ఉత్పత్తి ప్రారంభం
- సింగరేణి కార్మికులకు డిప్యూటీ సీఎం అభినందనలు

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**



తెలంగాణ రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చే దిశగా సింగరేణి బొగ్గు గనుల సంస్థ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన, చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ విజయవంతంగా సింగరేణికి చేరుకోవడంతో తెలంగాణ ఇంధన రంగానికి నూతన శోభ చేకూరింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకుల స్పష్టమైన చిత్తశుద్ధితో, నిరంతర శ్రమతోనే ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. ఈ చారిత్రక విజయంలో భాగస్వాములైన సింగరేణి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా, ఒడిశాలోని నైనీ గని నుంచి తెలంగాణలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి తొలి బొగ్గు రైలు గురువారం విజయవంతంగా చేరుకుంది. ఏకంగా 1,131 కిలోమీటర్ల మేర సుదీర్ఘ ప్రయాణం చేసిన ఈ తొలి బొగ్గు రైలు 59 బాక్స్ వ్యాగన్లతో నిండి వచ్చింది. దీని ద్వారా సుమారు 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ బొగ్గును సింగరేణి థర్మల్ కేంద్రానికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అత్యంత నాణ్యమైన బొగ్గు అవసరం కాగా, ఈ తొలి రవాణా ద్వారా విద్యుత్ రంగానికి అవసరమైన ఇంధన కొరత తీరుతుందని భావిస్తున్నారు.నైనీ బొగ్గు బ్లాక్‌లో విజయవంతంగా బొగ్గు ఉత్పత్తి ప్రారంభమై, అది రాష్ట్రానికి చేరుకోవడం వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి ఎంతో కీలకమైనదని సింగరేణి యాజమాన్యం అధికారికంగా వెల్లడించింది. పర్యావరణ, అటవీ శాఖల అనుమతుల సాధనలో గతంలో ఎదురైన అనేక ఆటంకాలను, సాంకేతిక అడ్డంకులను పటాపంచలు చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఈ గొప్ప విజయాన్ని సొంతం చేసుకుందని తెలిపింది. ఈ గని నుంచి అనుమతులు సాధించేందుకు భట్టి విక్రమార్క స్వయంగా చొరవ తీసుకుని ఒడిశాలో రెండుసార్లు ఉన్నత స్థాయి పర్యటనలు చేశారు.ముఖ్యంగా 2024 జులై నెలలో మొదటి సారిగా ఒడిశా వెళ్లిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అక్కడి ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రజలతో అత్యంత సానుకూల వాతావరణంలో చర్చలు జరిపారు. నైనీ ప్రాజెక్టు ఆవశ్యకతను వారికి వివరించి ఒప్పించడంతో అక్కడ ఉన్న ఆటంకాలన్నీ తొలగిపోయాయి. ఫలితంగా 2025 ఏప్రిల్ 16వ తేదీన నైనీ బొగ్గు గనిలో ఉత్పత్తిని వర్చువల్ విధానం ద్వారా భట్టి విక్రమార్క స్వయంగా ప్రారంభించారు. ఈ నిరంతర ప్రయత్నాలే ఇవాళ తొలి బొగ్గు రైలు తెలంగాణ గడ్డపైకి అడుగుపెట్టడానికి ప్రధాన కారణమయ్యాయి.వాస్తవానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణి సంస్థకు ఈ నైనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయించింది. కానీ పలు కారణాల వల్ల సంవత్సరాల తరబడి ఉత్పత్తి ప్రారంభం కాక నిలిచిపోయింది. 340.78 మిలియన్ టన్నుల భారీ బొగ్గు నిల్వల సామర్థ్యం కలిగిన ఈ గని, ఏడాదికి ఏకంగా కోటి టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే సత్తా కలిగి ఉంది. దాదాపు 36 సంవత్సరాల పాటు సుదీర్ఘ జీవితకాలం కలిగిన ఈ నైనీ గని, రాబోయే దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగానికి బలమైన వెన్నెముకగా నిలవనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈ శుభసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఈ చారిత్రక ఘట్టాన్ని సింగరేణి ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పండగలా జరుపుకున్నారు. రాష్ట్రాన్ని ఇంధన మిగులు ప్రాంతంగా మార్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంకు అభినందనలు

- గాజుల స్వప్న మర్యాదపూర్వక భేటీ
- నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు
- శాలువాతో ఘనంగా సత్కరించిన గాజుల స్వప్న

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 06:**



కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సాయిని మల్లేశాన్ని గాజుల స్వప్న మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కరీంనగర్ పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గాజుల స్వప్న.. సాయిని మల్లేశానికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లా అధ్యక్షుడిగా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సాయిని మల్లేశానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీల బిల్లుకు ఆమోదం

- విపక్షాల ఆందోళన నడుమ చర్చ లేకుండానే ఆమోదం
- బ్యాంకుల అధికారాలకు వెసులుబాటుకు అవకాశం
- ప్రతిపక్షాల తీవ్ర నినాదాలు, ఆందోళనల నడుమ సభ
- అయోధ్య కానుకల చోరీపై హోం మంత్రి సమాధానానికి పట్టు
- ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించకుండానే వాయిదా
- బిల్లుకు మూజువాణి ఓటు ద్వారా ఆమోదం తెలిపిన పార్లమెంట్
- డిజిటల్ చెల్లింపుల నియంత్రణ కేంద్రానికి అప్పగింత

**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 6:**

పార్లమెంట్ లోక్‌సభ సమావేశాలు తీవ్ర ఉద్రిక్తతలు, ప్రతిపక్షాల నిరసనల నడుమ కొనసాగాయి. విపక్ష ఎంపీల నినాదాల హోరు మధ్యే ఎలాంటి సుదీర్ఘ చర్చ లేకుండానే గురువారం పలు ముఖ్యమైన బిల్లులను లోక్‌సభ ఆమోదించింది. ముఖ్యంగా దేశంలో రోజువారీ కోట్లాది మంది వినియోగించే యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించేందుకు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలకు వీలు కల్పించే కీలక బిల్లుకు సభ ఆమోదం లభించింది. ఈ పరిణామాల అనంతరం లోక్‌సభను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులు సభామధ్యంలోకి వచ్చి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిరంలో జరిగిన కానుకల చోరీ ఘటనపై, అలాగే విద్యార్థులపై పోలీసులు జరిపిన చర్యల అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే సభకు వచ్చి స్పష్టమైన సమాధానం చెప్పాలని విపక్ష ఎంపీలు పట్టుబట్టారు. ప్రతిపక్షాల నినాదాలతో సభ అంతా తీవ్ర గందరగోళంగా మారడంతో ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించడం సాధ్యపడలేదు. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. విపక్ష సభ్యులు తమ డిమాండ్లపై నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు. అయితే ఈ గందరగోళం మధ్యలోనే కేంద్ర ప్రభుత్వం అత్యవసరమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకుంది. ముందుగా 'ట్యాక్సేషన్ మరియు ఇతర చట్ట సవరణ బిల్లు'ను సభలో ప్రవేశపెట్టగా, విపక్షాల నినాదాల నడుమే మూజువాణి ఓటు ద్వారా లోక్‌సభ ఈ బిల్లుకు ఆమోదం తెలిపింది.ఆ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్-2007' చట్ట సవరణ బిల్లును కూడా సభ ఏ విధమైన చర్చ లేకుండానే ఆమోదించింది. ఈ సవరణల ద్వారా యూపీఐ, రూపే లావాదేవీలపై ఉన్న జీరో-ఎండీఆర్ విధానానికి చట్టపరమైన వెసులుబాటు లభించడమే కాకుండా, ఏ రకమైన డిజిటల్ చెల్లింపులు ఉచితంగా ఉండాలి, వేటిపై రుసుములు విధించాలనేది నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు.పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టానికి చేసిన ఈ సవరణల ప్రకారం డిజిటల్ లావాదేవీలపై సర్వీస్ ఛార్జీలు లేదా లావాదేవీ రుసుములు విధించే అధికార పరిధి బ్యాంకులకు, సేవలను అందించే ఆర్థిక సంస్థలకు సంక్రమిస్తుంది. డిజిటల్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు బ్యాంకుల నిర్వహణ వ్యయాన్ని సమతుల్యం చేయడానికి ఈ మార్పులు దోహదపడతాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ నిర్ణయం సామాన్య




ప్రజలపై భారం మోపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు విపక్షాలు సభలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దేశంలో ఎంతో మంది ప్రజలను ప్రభావితం చేసే కీలకమైన సవరణ బిల్లులను ప్రతిపక్షాల భాగస్వామ్యం లేకుండా, ఎలాంటి ప్రజాస్వామ్య చర్చలు జరగకుండా ఏకపక్షంగా ఆమోదింపజేసుకోవడం సరికాదని మండిపడ్డాయి. ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వం పారిపోతోందని విపక్ష నాయకులు విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం మాత్రం చట్టసభల కాలాన్ని వృథా చేయకుండా నిబంధనల ప్రకారమే బిల్లులను సభ ముందు ఉంచి ఆమోదం పొందినట్లు తెలిపింది. దేశ ఆర్థిక, పన్నుల వ్యవస్థను సమర్థంగా నిర్వహించడానికి ఈ చట్ట సవరణలు అత్యంత ఆవశ్యకమని సభా వేదికగా అధికార పక్షం పేర్కొంది. సభలో సజావుగా చర్చలు జరగడానికి ప్రతిపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేసింది.బిల్లుల ఆమోద ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా సభా ప్రాంగణంలో ప్రతిపక్షాల నిరసనలు, నినాదాలు కొనసాగాయి. సభను సమర్థవంతంగా నిర్వహించేందుకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో, లోక్‌సభను శుక్రవారం ఉదయం 11 గంటలకు పునః ప్రారంభించేలా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ సభకు తెలియజేశారు. రాబోయే సమావేశాల్లోనూ డిజిటల్ చెల్లింపుల చట్టంపై పార్లమెంట్ వేదికగా పెద్ద ఎత్తున చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

# తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు 10 ఏళ్ల జైలు

- అత్యాచారం కేసులో దోషిగా తేల్చిన హైకోర్టు
- ట్రయల్ కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తీర్పును రద్దు చేసిన బాంబే హైకోర్టు గోవా బెంచ్
- రెండు వారాల్లో లొంగిపోవాలని తేజ్‌పాల్‌కు ఆదేశాలు
- హోటల్ లిఫ్ట్‌లో సహోద్యోగిపై లైంగిక దాడి చేసినట్లు తేల్చిన న్యాయస్థానం

బాధితురాలి ప్రవర్తనపై మూస ధోరణితో ట్రయల్ కోర్టు వ్యవహరించిందని హైకోర్టు వ్యాఖ్య

తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తానన్న తరుణ్ తేజ్‌పాల్

**పణజి, వెలుతురు, ఆగస్టు 6:**

'నో అంటే నో' అనే సందేశం సమాజానికి వెళ్లాలని కోర్టులో వాదించిన సొలిసిటర్ జనరల్ 2013లో తన సహోద్యోగిపై అత్యాచారం చేసిన కేసులో మాజీ తెహల్కా ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టు గోవా బెంచ్ దోషిగా తేల్చి 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. గురువారం వెలువడిన తీర్పులో 2021లో ట్రయల్ కోర్టు ఇచ్చిన నిర్దోషి తీర్పును రద్దు చేసిన హైకోర్టు, తేజ్‌పాల్ రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది.ఈ కేసు 2013 నవంబర్‌లో గోవాలో నిర్వహించిన థింక్‌ఫెస్ట్ కార్యక్రమం సందర్భంగా చోటు చేసుకుంది. హోటల్ లిఫ్ట్‌లో తనపై లైంగిక దాడి చేశారని తరుణ్ తేజ్‌పాల్‌పై ఆయన వద్ద పనిచేసిన జూనియర్ మహిళా సహోద్యోగి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో 2017లో విచారణ ప్రారంభం కాగా, 2021లో ట్రయల్ కోర్టు తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటించింది. ఆ తీర్పును గోవా ప్రభుత్వం హైకోర్టులో సవాల్ చేసింది.జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జాంసందేకర్‌లతో కూడిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పు వెలువరించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించగా, తరుణ్ తేజ్‌పాల్ తరఫున సీనియర్ న్యాయవాది అబాద్ పొండా హాజరయ్యారు.విచారణ సందర్భంగా ట్రయల్ కోర్టు బాధితురాలి ప్రవర్తనను 'లైంగిక దాడికి గురైన మహిళ ఎలా ఉండాలి' అనే ముందస్తు అభిప్రాయాలతో అంచనా వేసిందని సొలిసిటర్ జనరల్ వాదించారు. లైంగిక దాడికి గురైన ప్రతి వ్యక్తి ఒకే విధంగా స్పందిస్తారనే నియమం లేదని, వారి వ్యక్తిత్వం, పరిస్థితులు, సామాజిక నేపథ్యం ఆధారంగా స్పందన మారుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ వాదనతో ఏకీభవించిన హైకోర్టు, ట్రయల్ కోర్టు మూస ధోరణితో వ్యవహరించిందని పేర్కొంది. బాధితురాలు తరువాత జరిగిన



కార్యక్రమాల్లో నవ్వుతూ కనిపించడాన్ని కూడా ఆమెకు వ్యతిరేకంగా పరిగణించడం సరైన విధానం కాదని స్పష్టం చేసింది. బాధితురాలి శారీరక లేదా భావోద్వేగ ప్రతిస్పందనను ఆధారంగా చేసుకుని విశ్వసనీయతను నిర్ణయించలేమని వ్యాఖ్యానించింది.తీర్పు అనంతరం తుషార్ మెహతా కోర్టును ఉద్దేశించి, తేజ్‌పాల్‌ను వెంటనే అదుపులోకి తీసుకోవాలని కోరారు. బాధితురాలు నిరాకరించినప్పటికీ అతడు తన చర్యలను కొనసాగించాడని, నో అంటే నో' అనే స్పష్టమైన సందేశం సమాజానికి వెళ్లాల్సిన అవసరం ఉందని వాదించారు. మరోవైపు, తాను రాజకీయ పరిస్థితుల కారణంగా ఈ కేసులో ఇరుక్కుపోయానని, తనపై వచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తానని తరుణ్ తేజ్‌పాల్ కోర్టుకు తెలిపారు. తన వయస్సు 62 ఏళ్లు అని, అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పరిశీలనలో మంత్రి పొన్నం

**సిద్దిపేట జిల్లా, ఆగస్టు 06 (వెలుతురు):**

హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం తంగళ్లపల్లిలో 30 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బ్లాక్‌ల వారీగా జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మూడు షిఫ్టుల విధానంలో పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వన మహోత్సవంలో భాగంగా స్కూల్ పరిసరాల్లో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు.ప్రపంచ స్థాయి పాఠశాలలకు దీటుగా ఈ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులు, అధ్యాపకులు ఒకే ప్రాంగణంలో ఉండి విద్యాభ్యాసం చేసే విధంగా ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పాఠశాలలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. హుస్నాబాద్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాష్ట్రంలో వేగంగా నిర్మాణం జరుగుతున్న వాటిలో ఒకటని, ఈ ప్రాంతానికి మరో స్కూల్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు చెప్పారు.









### హుస్నాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

గతంలో హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ కళాశాల, గౌరవెల్లి ప్రాజెక్టు, టూరిజం పార్కు, ఇండస్ట్రియల్ కారిడార్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.కరీంనగర్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ, అక్కన్నపేట రోడ్డు పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఎల్లమ్మ చెరువు, కొత్త చెరువు, పల్లె చెరువు, కోహెడ చెరువుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

### గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.250 కోట్లు విడుదల చేసిందని మంత్రి తెలిపారు. భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రైతులు సహకరించాలని కోరారు.2007లో ప్రారంభమైన గౌరవెల్లి ప్రాజెక్టు 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం 2027లో పూర్తిచేసి నీరు అందించే బాధ్యత తనదేనని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, గౌరవెల్లి-గండిపల్లి ద్వారా నీటిని అందించే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

# నీట్‌లో పెను మార్పులకు కేంద్రం కసరత్తు

- ఆన్‌లైన్ పరీక్షలపై సుప్రీంకోర్టుకు అఫిడవిట్
- కంప్యూటర్ ఆధారిత విధానంలో నీట్ యూజీ పరీక్ష
- పెన్ అండ్ పేపర్ విధానానికి స్వస్తి పలికే దిశగా అడుగులు
- నందన్ నీలేకని టాస్క్‌ఫోర్స్ సిఫార్సుల ఆధారంగా తుది నిర్ణయం !
- సంస్కరణల వివరాలను సుప్రీంకోర్టుకు వెల్లడించిన ప్రభుత్వం
- పేపర్ లీక్‌లు, అక్రమాలను అరికట్టేందుకే కొత్త విధానంపై దృష్టి
- ఆన్‌లైన్ పరీక్షపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని వైద్యుల సంఘం విజ్ఞప్తి
- కేసు తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 6:**

దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే నీట్ (యూజీ) పరీక్ష విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుతం అమలులో ఉన్న పెన్ అండ్ పేపర్ విధానానికి బదులుగా జేఈఈ తరహాలో కంప్యూటర్ ఆధారిత (ఆన్‌లైన్) పరీక్ష నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. నీట్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసి ఈ విషయాన్ని వెల్లడించింది.అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో ఏర్పాటు చేసిన హైపవర్ టాస్క్‌ఫోర్స్ సమగ్రంగా అధ్యయనం చేస్తోంది. ఆ కమిటీ ఇచ్చే సిఫార్సుల ఆధారంగా నీట్ పరీక్ష విధానంలో మార్పులపై తుది నిర్ణయం తీసుకుంటామని కేంద్రం తెలిపింది. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థంగా వినియోగించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది.ఇటీవలి కాలంలో నీట్ పరీక్షల్లో పేపర్ లీక్‌లు, మాల్‌ప్రాక్టీస్, ఇతర అక్రమాలు వెలుగుచూసిన నేపథ్యంలో పరీక్షా వ్యవస్థలో సమూల మార్పులు అవసరమయ్యాయని కేంద్రం అభిప్రాయపడింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పరీక్షల నిర్వహణలో సంస్కరణలు చేపడుతున్నామని వివరించింది. అలాగే గత పరీక్షల్లో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతోందని కూడా సుప్రీంకోర్టుకు తెలియజేసింది.మరోవైపు, నీట్‌ను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని నిర్ణయిస్తే, లక్షలాది మంది విద్యార్థులు కొత్త విధానానికి అనుగుణంగా సిద్ధమయ్యేందుకు తగిన సమయం ఇవ్వాలని వైద్యుల సంఘం కోరింది. పరీక్షా విధానంలో మార్పులు అమల్లోకి వచ్చే తేదీ, సిలబస్, పరీక్షా నమూనా, మాక్ టెస్టుల వంటి అంశాలపై ముందుగానే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది.కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై తమ స్పందనను సమర్పించాలని వైద్యుల సంఘంతో పాటు ఇతర పిటిషనర్లను సుప్రీంకోర్టు ఆదేశించింది. అన్ని వర్గాల వాదనలు విన్న తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ కేసు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష విధానంలో ప్రతిపాదిత మార్పులు అమలైతే, దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశ పరీక్షల నిర్వహణలో ఇది కీలకమైన సంస్కరణగా నిలిచే అవకాశం ఉందని విద్యా వర్గాలు భావిస్తున్నాయి.

# సచివాలయంలో వైభవంగా బోనాల పండుగ

- ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, సీఎస్ సంజయ్ జాజు
- సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు
- పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు
- పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో కోలాహలం
- సాంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించిన ఉద్యోగులు



**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే బోనాల పండుగ ఉత్సవాలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క పాల్గొని అమ్మవారికి ప్రత్యేక నమస్కారాలు అర్పించారు. సచివాలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి ఉద్యోగులు, నిర్వాహకులు సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. సచివాలయ ప్రాంగణం అంతా బోనాల పండుగ శోభతో పరవశించిపోయింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిని, గ్రామ దేవతల విశిష్టతను చాటిచెప్పే బోనాల ఉత్సవాలను సచివాలయం ప్రాంగణంలో ఉద్యోగులందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులు పవిత్రంగా భావించే ఈ పండుగ రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఉద్యోగులంతా నిత్యం బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ, తమ ఆచార వ్యవహారాలను మర్చిపోకుండా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజూ కూడా ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సచివాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఆయన, దేవతకు ప్రత్యేక అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం మరియు శాంతిసౌఖ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమ్మవారిని వేడుకున్నారు.సచివాలయ మహిళా ఉద్యోగులు అత్యంత నిష్ఠతో, భక్తిభావంతో తయారు చేసిన నైవేద్యాల బోనాలను శోభాయాత్రగా ఆలయానికి తీసుకెళ్లారు. తలపై బోనాలు ధరించి, అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. మహిళా ఉద్యోగుల కోలాటాలు, భక్తి పాటలు ఉత్సవాలకు మరింత ఆధ్యాత్మిక శోభను చేకూర్చాయి. ప్రభుత్వ ఉన్నతాధికారుల నుంచి క్లాస్–4 ఉద్యోగుల వరకు అందరూ భేదాభిప్రాయాలు లేకుండా ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.బోనాల వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పోతురాజుల వీరంగాలు, శివసత్తుల పూనకాలు, చైతన్యవంతరాష్ట్రం అన్ని రంగాల్లో నిరంతరం ప్రగతి పథంలో దూసుకుపోవాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వృద్ధి చెందాలని ఆయన ఈ సదర్భంగా వ్యాఖ్యానించారు.సచివాలయంలో ఎంతో నిష్ఠతో నిర్వహించిన ఈ బోనాల మహోత్సవంలో సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, వివిధ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, సచివాలయ భద్రతా సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగినులు పాల్గొన్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించిన అనంతరం, శ్రేయోభిలాషులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సవాన్ని విజయవంతంగా ముగించారు.

# వనరులన్నీ సమానంగా అందితేనే సామాజిక న్యాయం

- అగ్ర వర్ణాలకు టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపు
- సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో వైభవంగా సాగిన సభ
- సమాజంలో అసమానతల తొలగింపునకు కలిసిరావాలని విజ్ఞప్తి
- తెలంగాణలో కుల వివక్ష నిర్మూలనకు కట్టుబడి ఉన్నామని వెల్లడి
- తన జీవితాన్ని అణగారిన వర్గాల సాధికారతకే అంకితం చేస్తానన్న కవిత
- బీసీ బిల్లు అంశంలో కాంగ్రెస్, బీజేపీ వైఖరిపై తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

సమాజంలో ఉన్న ప్రాథమిక వనరులన్నీ ప్రజలందరికీ సమానంగా అందాలనేదే ప్రతి ఒక్కరి ఆలోచన కావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అనగానే అది కేవలం అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా సాగే పోరాటంగా భావిస్తుంటారని, అయితే వనరులను అందరూ సమానంగా పంచుకోవాలనడమే నిజమైన సామాజిక న్యాయమని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంలో అగ్రవర్ణ మిత్రులు ఒక్కసారి పునరాలోచించాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సమాజంలోని ఆర్థిక అసమానతలను ప్రశ్నిస్తూ కవిత ఒక స్పష్టమైన ఉదాహరణ చెప్పారు. వంద మంది ప్రజలకు వంద రొట్టెలు ఉన్నప్పుడు తలా ఒక రొట్టె తింటే అది న్యాయం, ధర్మం అవుతుందని అన్నారు. కానీ పది మంది బలవంతులు ఏకంగా 90 రొట్టెలు తింటూ, మిగిలిన 90 మంది బలహీనులు కేవలం 10 రొట్టెలు మాత్రమే తింటుంటే ఇది ఏ రకంగా న్యాయమో సమాజం ఆలోచించాలని ప్రశ్నించారు. భారతదేశ చరిత్రను పరిశీలిస్తే ఎప్పుడు ఏ పెద్ద సామాజిక పరివర్తన వచ్చినా అగ్రవర్ణాల్లోని ప్రజాస్వామ్యవాదులు కలిసివచ్చి ఆ మార్పులను ముందుకు తీసుకెళ్లారని ఆమె గుర్తుచేశారు. గౌతమ బుద్ధుడు, ఛత్రపతి సాహూ మహారాజ్ వంటి గొప్ప వ్యక్తుల ఆదర్శాలతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయని కవిత చెప్పారు. "దున్నేవాడిదే భూమి" అనే నినాదంతో గతంలో దొరల గడీలను ఎదురించి ఆర్థిక అసమానతలను తొలగించే దిశగా తొలి అడుగులు పడ్డాయని గుర్తుచేశారు. అయితే సామాజికంగా, కుల వివక్షపై జరగాల్సిన పోరాటాలు మాత్రం ఆశించిన స్థాయిలో వేగంగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కారణంగానే ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో కుల వివక్ష, సామాజిక అన్యాయం జరుగుతున్నాయని, ఈ అసమానతలను తుడిచిపెట్టి అందరికీ న్యాయం చేసేందుకు తమ సంస్థ సంకల్పిస్తోందని తెలిపారు.సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హతపై వస్తున్న విమర్శలకు కూడా కవిత ఘాటుగా సమాధానమిచ్చారు. తాను ఒక నిర్దిష్ట వర్గంలో జన్మించడం తన చేతుల్లో లేని అంశమని, అయితే ఏ లక్ష్యం కోసం జీవించాలి, ఎవరి సంక్షేమం కోసం పనిచేయాలో నిర్ణయించుకోవడం మాత్రం తన చేతుల్లోనే ఉందన్నారు. కనీసం వార్డు మెంబర్ స్థానానికి కూడా పోటీ చేయలేకపోతున్న చిన్న కులాల వారి తరపున నిలబడి, వారికి రాజకీయ సాధికారత లభించే వరకు తన జీవితాన్ని అణగారిన వర్గాల కోసం అంకితం చేస్తానని ప్రకటించారు. విదేశాల్లో మన దేశస్థులపై వివక్ష చూపితే రేసిజం అని ఖండిస్తున్నామని, మరి మన పక్కనే ఉండే కుల వివక్షను తుడిచిపెట్టడానికి ఎందుకు చొరవ తీసుకోకూడదని ప్రశ్నించారు. ఈ బిల్లును రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో పెట్టి రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి పరస్పరం ప్రేమలేఖలు రాసుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు.ఈ ప్రతిష్టాత్మక సభ ద్వారా కవిత పలు కీలకమైన రాజకీయ, సామాజిక తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో వివిధ బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, సామాజిక విశ్లేషకులు, కవులు, కళాకారులు మరియు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు. సామాజిక సమత సాధించే వరకు తమ పోరాటం ఆగేది లేదని, ప్రతి అణగారిన వర్గానికి హక్కులు దక్కేలా ఊరూరా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# కేసీఆర్ వాసాలమర్రికి రావాలి

- ఇందిరమ్మ ఇండ్ల దావత్‌కు కేసీఆర్ హాజరుకావాలి : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- దత్తత పేరుతో ప్రచారం చేశారని, ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శ
- కాంగ్రెస్ హయాంలో గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని వెల్లడి
- సగానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తైందని ప్రభుత్వ వర్గాల ప్రకటన
- సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి కుటుంబానికి సొంతింటి లక్ష్యమని స్పష్టం
- ఆగవ్వతో పాటు గ్రామస్థులు కొత్త ఇళ్లలో నివసిస్తున్నారని పేర్కొన్న కాంగ్రెస్
- ప్రజల మధ్యకు వచ్చి వాస్తవ పరిస్థితులు చూడాలని కేసీఆర్‌కు పిలుపు



**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

వాసాలమర్రి గ్రామానికి వచ్చి ఇందిరమ్మ ఇండ్ల దావత్‌లో పాల్గొనాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. వాసాలమర్రిని దత్తత తీసుకున్నట్లు అప్పట్లో ప్రచారం చేసుకున్నప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను చూసేందుకు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి ప్రజల మధ్య నిలబడేందుకు సిద్ధమేనా అని ప్రశ్నించారు.వాసాలమర్రి దత్తత పేరుతో అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగినా గ్రామ ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే పనులు జరగలేదని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ఇళ్ల నిర్మాణం చేపట్టకుండానే దావత్‌ల పేరుతో ప్రచారం చేసుకున్నారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలోని ప్రతి కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. గ్రామంలో సగానికి పైగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన ఇళ్లు కూడా వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు.కేసీఆర్‌కు సన్నిహితురాలిగా పేర్కొన్న ఆగవ్వ ఇప్పటికే ఇందిరమ్మ ఇంట్లో ఆనందంగా నివసిస్తున్నారని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. గ్రామమంతా కొత్త ఇళ్లతో కళకళలాడుతోందని చెబుతూ, వాసాలమర్రికి వచ్చి ప్రజల మధ్య వాస్తవ పరిస్థితులు పరిశీలించాలని కేసీఆర్‌కు మరోసారి సవాల్ విసిరారు.

# జొన్న రైతుల ఖాతాల్లో రూ.994 కోట్లు జమ

- 1 లక్షల మంది రైతులకు ప్రభుత్వం ఊరట: తుమ్మల
- జొన్న రైతుల ఖాతాల్లో రూ.994 కోట్లు నేరుగా జమ చేసినట్లు వెల్లడి
- 1.01 లక్షల మంది రైతులకు కొనుగోలు బకాయిలు చెల్లింపు




**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

జొన్న పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం మరోసారి ఆర్థిక ఊరట కల్పించింది. రాష్ట్రంలోని 1.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.994 కోట్లను నేరుగా జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)తో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి, వారికి గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తెలంగాణలో అమలు చేస్తున్న జొన్న కొనుగోలు విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రికార్డు స్థాయిలో జొన్నలను కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని వెల్లడించారు.వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరిస్తున్నామని తుమ్మల తెలిపారు. ఎఫ్ఎఫ్ఎస్ వ్యవస్థను మరో పది జిల్లాలకు విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఎరువుల విక్రయాలను డిజిటల్ విధానంలో పర్యవేక్షిస్తున్నామని, ఆధార్ ఆధారంగా ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రియల్‌టైమ్‌లో ఎరువుల నిల్వల సమాచారాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, ఈ విధానం ద్వారా బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట పడుతుందని వివరించారు.యువ ఆవిష్కర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ హ్యాకథాన్–2026లో జాతీయ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి వగ్గు శ్రీరామ్‌ను ఈ సందర్భంగా అభినందించి సన్మానించారు. నేతన్నల కోసం రూపొందించిన వినూత్న ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్' పరికరాన్ని మంత్రి ఆవిష్కరించి, ఇటువంటి ఆవిష్కరణలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# 'గోబర్ధన్' పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

- రూ.23,731 కోట్లు మంజూరు.. బయోగ్యాస్ ఉత్పత్తికి భారీ ప్రోత్సాహం
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి ఆమోదం
- 2026-27 నుంచి 2035-36 వరకు దేశవ్యాప్తంగా పథకం అమలు
- వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం



**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 6:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో బయోగ్యాస్ ఉత్పత్తిని భారీగా ప్రోత్సహించేందుకు ★★రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి★★ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని ★★2026–27 నుంచి 2035–36 వరకు★★ అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ఈ పథకం కింద వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, ఇతర సేంద్రీయ వ్యర్థాలను వినియోగించి కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తిని పెంచనున్నారు. ప్రస్తుతం ఉన్న దేశీయ సీబీజీ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దీంతో స్వచ్ఛ ఇంధన వినియోగం పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.దిగుమతి చేసుకునే సహజవాయువుపై దేశం ఆధారపడే పరిస్థితిని తగ్గించి, ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ఈ పథకం కీలకంగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అదే సమయంలో రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు సేంద్రీయ వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఏర్పడుతుందని వివరించింది.కేంద్ర కేబినెట్ సమావేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. అస్సాంలో రూ.8,970 కోట్లతో నాలుగు లేన్ల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందని కేంద్రం భావిస్తోంది.

# సామాజిక న్యాయ తెలంగాణ సాధనే లక్ష్యం: కల్వకుంట్ల కవిత

- సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం సంకల్పం తీసుకుంటున్న
- ఈ సామాజిక న్యాయ సంకల్ప సభ కొట్లాది మంది జీవితాలను మార్చబోతోంది
- నేను బీసీల కోసం మాట్లాడితే నన్ను అగ్రకులం అంటూ హేళన చేస్తారు
- నా పుట్టుక నా చేతిలో లేదు.. నేను ఎవరి కోసం పనిచేయాలో మాత్రం నా చేతుల్లోనే ఉంది
- అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కోసం నా జీవితాన్ని అంకితం చేస్తున్నా
- బీసీ రిజర్వేషన్ల బిల్లును వచ్చే బడ్జెట్ సెషన్ లోపు పాస్ చేసి పంపించాలి
- లేదంటే వెయ్యి కార్లతో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తాం
- సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత





**హైదరాబాద్, వెలుతురు, ఆగష్టు 6:**

సామాజిక న్యాయ తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేస్తున్నానని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత చెప్పారు. సమాజంలోని అట్టడుగు, అణగారిన వర్గాల్లో సాధికారిత వచ్చే వరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో కవిత మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు పోరాటం చేయాలంటే అందుకు దమ్ము, ధైర్యం ఉండాలని ఆ దమ్ము, ధైర్యం తనకు ఉందని చెప్పారు. బీసీల కోసం నేను మాట్లాడితే అగ్రకులంలో పుట్టిన నీకెందుకంటూ కొందరూ మాట్లాడుతారని అన్నారు. కానీ నా పుట్టుక నా చేతిలో లేదని, కానీ నేను ఎవరి కోసం పనిచేయాలో నిర్ణయించుకునే హక్కు తనకుం దన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ కలలు గన్న సామాజిక తెలంగాణ సాధించి తీరుతానని సంకల్పం తీసుకుంటున్నట్లు కవిత చెప్పారు.

### సామాజిక తెలంగాణ కోసం జీవితం అంకితం

సామాజిక తెలంగాణ కోసం ఇక తన జీవితాన్ని అంకితం చేస్తున్నానని కవిత అన్నారు. ఇప్పటి వరకు కనీసం సర్పంచ్ కూడా కానీ కులాల్లో సాధికారిత వచ్చే వరకు వారితో కలిసి పోరాటం చేస్తానని చెప్పారు. అగ్రకులంలో పుట్టిన తాను బీసీ ల కోసం మాట్లాడటం ఏంటనీ ఈ సభ తర్వాత కొంతమంది నన్ను ప్రశ్నిస్తారు. కానీ ఇప్పటి వరకు సమాజంలో జరిగిన అనేక ప్రజాస్వామిక మార్పులకు అగ్రకులాల్లో పుట్టిన ప్రజాస్వామిక వాదులే కారణమయ్యారు. అని ఆమె అన్నారు. ఆనాటి రాజుల కాలంలోనూ గౌతమ బుద్ధుడు, సాహు మహారాజు లాంటి క్షత్రియ పుత్రులే అట్టడుగు వర్గాల మేలు కోసం పనిచేశారని గుర్తు చేశారు. మండలి కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ను కాంగ్రెస్ పార్టీ 20 ఏళ్లు బీర్వాలో పెడితే దాన్ని క్షత్రియుడైన వి. పి సింగ్ అమలు చేశారని చెప్పారు. తమిళనాడు లో బీసీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు అమలు కావాలని వాటిని 9 వ షెడ్యూల్ లో చేర్చింది అగ్రకులానికి చెందిన జయలలితేనని అన్నారు. తన పుట్టుక తన చేతిలో లేదని...కానీ తాను ఎవరి కోసం పనిచేయాలో నిర్ణయించుకునేది తనేనని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఇక తాను సంకల్పం తీసుకున్నానని...అందు కోసం తన జీవితాన్నే అంకితం చేస్తున్నానని చెప్పారు.

### సామాజిక సంకల్ప సభ కొట్లాది జీవితాల్లో మార్పు తెస్తుంది

తాము చేపట్టిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ కచ్చితంగా కొట్లాది మంది జీవితాల్లో మార్పు తెస్తుందని కవిత అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం దక్కే విధంగా గ్రామ గ్రామనా తమ పార్టీ శ్రేణులు పోరాటం చేస్తాయని ఆమె చెప్పారు. సమాజంలో ఒక గొప్ప మార్పు తెచ్చే అవకాశం ఒక పార్టీగా తమకు దక్కిందని అన్నారు. ఈ పోరాటాన్ని సాయిత్రి భాయ్ పూలే జయంతి వరకు 5 నెలల పాటు మరిన్ని సభలు సమావేశాలు నిర్వహిస్తూ కొనసాగి స్తామన్నారు. వచ్చే ఏడాది ఆగస్ట్ 6 న నాటికి సామాజిక న్యాయ తెలంగాణ పోరాటంలో పురోగతిని సమీక్షించుకుంటామన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న వారందరితో కలిసి పనిచే స్తామని కవిత చెప్పారు. సామాజిక న్యాయం అంటే 10 శాతం ఉన్న వాళ్లు 90 శాతం అవకాశాలను దక్కించుకోవటం కాదని...90 శాతం ఉన్న వాళ్లకు సమానంగా అవకాశాలు దక్కాల్సి ఉందన్నారు. రాజుల కాలం నాటి నుంచి ఇప్పటి వరకు సమాజంలో ఎంతో మార్పు వచ్చిందని ఆమె చెప్పారు. ఎస్సీ, ఎస్టీ ల్లో ఆర్థిక అసమానతలు కాస్త తగ్గించినప్పటికీ కుల వివక్ష విషయంలో మాత్రం మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్షను పొగొట్టటంలో జరగాల్సినన్నీ పోరాటాలు జరగలేదని కవిత చెప్పారు.

### బీసీ బిల్లును వచ్చే బడ్జెట్ సెషన్ లోపు పాస్ చేయాలి

బీసీ లకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని కవిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్ల విషయంలో మోసం చేసిందన్నారు. 46 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు ఉంటే 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు అంటూ వింత లెక్కలు ప్రతిపాదించిందన్నారు. పైగా బీసీ రిజర్వేషన్ల బిల్లును అమలు కాకుండా డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రేమ లేఖలు రాసుకుంటూ గల్లీ లో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అన్న విధంగా వ్యవహరి స్తున్నారంటూ మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం పొందేలా కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డిలు ఎందుకు కలిసి పనిచేయరంటూ కవిత ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సెషన్ లోపు బీసీ బిల్లు పాస్ చేసి పంపించాలని అల్టిమేటం జారీ చేశారు. లేదంటే ఛలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కు లు సహా ఎస్సీ, ఎస్టీలకు వారి నిధులు వారి అభ్యున్నతికే ఖర్చు చేయాలన్నారు. ముస్లింలను కేవలం మాటలతోనే అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మాటలతో కడుపు నిండదని వారికి న్యాయం చేయాలని కోరారు. ముస్లింలు తమతో కలిసి రావాలని కవిత పిలుపునిచ్చారు.

### జయశంకర్ సార్ కన్న కలను నిజం చేస్తా

తెలంగాణ ఉద్యమ సమయంలోనే సామాజిక తెలంగాణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ మాట్లాడే వారని కవిత అన్నారు. ఉద్యమ సమయంలో ఆంధ్రా శక్తులతో పోరాడుతూ సామాజిక తెలంగాణ కోసం పోరాటం కష్టమని ఆయన చెప్పారన్నారు. అయితే భౌగోళిక తెలంగాణ సాధన తర్వాత సామాజిక తెలంగాణ సాధించాలని చెప్పేవారన్నారు. ఆయన కన్న కలను నిజం చేసేందుకు తాను సంకల్పం తీసుకున్నానని కవిత చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ 97 శాతం జనం పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఇక 71 శాతం మంది బీసీలు పరిస్థితి ఎస్సీ ల కన్నా దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో కచ్చితంగా మార్పు రావాలని కవిత అన్నారు.

### సామాజిక న్యాయ తెలంగాణ కోసం ప్రతిజ్ఞ

సామాజిక న్యాయ తెలంగాణ కోసం కవిత టీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించారు. అన్ని వర్గాలకు రాజకీయాల్లో ప్రాధాన్యం దక్కే వరకు పోరాటం చేస్తామని అన్నారు. రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక స్వావలంభన అన్ని వర్గాలకు దక్కే వరకు అంకితభావంతో పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సభలో కవిత పలు తీర్మానాలు ప్రతిపాదించారు.

1. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు కలిసి వచ్చే వారితో దేశ వ్యాప్తంగా టీఆర్ఎస్ ఉద్యమిస్తుంది.
2. మహాత్మా జ్యోతిరావ్ పూలే దంపతులకు భారత రత్న అవార్డు ఇవ్వాలి.
3. ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు పద్మవిభూషణ్ అవార్డు ఇవ్వాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలి. ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని పెట్టాలి.
4. ఎస్సీ, ఎస్టీల నిధులను వాళ్ల అభ్యున్నతి కోసమే వాడాలి.
5. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను నింపేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలి.
6. ఆదివాసీలకు అడవులపై సంపూర్ణ హక్కులు రావాలి.
7. డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి.
8. ముస్లింలకు ఆర్థిక స్వావలంభనతో పాటు వక్ఫ్ బోర్డు చట్టం తేవాలి.
9. సిక్కులు, క్రిస్టియన్లకు ఆర్థిక స్వావలంభన ఉండేలా చర్యలు తీసుకోవాలి.
10 . ట్రాన్స్ జండర్లకు సంపూర్ణ హక్కులు రావాలి.
11. వికలాంగులకు పెంచుతామన్న పెన్షన్లు పెంచాలి. వారికి కో ఆప్షన్ సభ్యుల్లో రిజర్వేషన్ కల్పించాలి. ఈ తీర్మానాలకు సభికులు ఆమోదం తెలిపారు.

ఎక్స్ (ట్విట్టర్) ట్రెండింగ్ లో దేశంలోనే నెంబర్ వన్‌గా టీఆర్ఎస్ 4 సోషల్ జస్టిస్

#TRS4SocialJustice హాష్ ట్యాగ్ పై కవిత చేసిన పోస్ట్ ఇండియాలోనే నంబర్ వన్‌గా ట్రెండ్ అవటం విశేషం.

సరూర్‌నగర్‌లో సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం పార్టీ నాయకులతో ప్రతిజ్ఞ చేయించిన వీడియోను ఆమె ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఆ వీడియో ఇండియాలోనే నంబర్ వన్‌గా ట్రెండ్ అవటం తో టీఆర్ఎస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్

- 119 నియోజకవర్గాల్లో ఏకకాలంలో నిర్వహణ
- క్యూఆర్ కోడ్‌తో కూడిన లామినేటెడ్ కార్డులు
- ఆర్‌డీఓల పర్యవేక్షణలో పంపిణీ కార్యక్రమం
- ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు స్టేటస్ తెలుసుకునే సదుపాయం

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

తెలంగాణలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ గుడ్‌న్యూస్ తెలిపింది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను అందించాలనే సంకల్పంతో కొత్తగా మంజూరైన ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) రేషన్ కార్డులను రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.05 కోట్ల క్యూఆర్ కోడ్ ఆధారిత లామినేటెడ్ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించేందుకు పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరవేయడంలో రేషన్ కార్డు అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని, ప్రభుత్వ పాలనలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారికంగా వెల్లడించారు.ఈ బృహత్తర కార్యక్రమానికి సంబంధించి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి పంపిణీ ప్రారంభోత్సవం జరగనుంది. అదే సమయంలో రాష్ట్రంలోని మొత్తం 119 శాసనసభా నియోజకవర్గాల్లో ఏకకాలంలో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్డుల అందజేత ప్రక్రియ సాగుతుందని మంత్రి వివరించారు. లబ్ధిదారులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాబితాల ప్రచురణ, కార్డుల ముద్రణ, రవాణా మరియు పంపిణీ కేంద్రాల వద్ద విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక వేడుకలు పూర్తయిన అనంతరం, ఆగస్టు 15వ తేదీ మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య ఈ పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఆయా నియోజకవర్గాలలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) సమన్వయకర్తగా వ్యవహరిస్తూ ఈ పంపిణీ సరళంగా జరిగేలా చూస్తారు. ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డు అనేది ప్రభుత్వ అధికారిక అడ్రస్ ప్రూఫ్‌గా, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు వంటి సకల సంక్షేమ పథకాలకు ప్రాథమిక అర్హత పత్రంగా ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది.కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు తమ దరఖాస్తు ప్రక్రియ ఏ దశలో ఉందో సులభంగా తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ పౌర సరఫరాల శాఖ ఈపీడీఎస్ వెబ్‌సైట్‌లో ప్రత్యేక సదుపాయం కల్పించింది. దరఖాస్తుదారులు వెబ్‌సైట్‌లోకి వెళ్లి తమ రేషన్ కార్డ్ నంబర్ లేదా FSC రిఫరెన్స్ నంబర్, జిల్లా వివరాలను నమోదు చేసి సెర్చ్ బటన్ క్లిక్ చేయడం ద్వారా తమ దరఖాస్తు ఆమోదం పొందిందో లేదో క్షణాల్లో ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు.మరోవైపు రాష్ట్రంలో కొత్త పింఛన్ల పంపిణీపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక రక్తసంబంధిత వ్యాధులైన తలసేమియా, సికిల్ సెల్ అనీమియా బాధితులందరికీ ఆసరా పరిధిలోకి తెచ్చి పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితుల అర్హతలను వేగంగా నిర్ధారించి, కొత్త పింఛన్ల పంపిణీని కూడా ఇదే ఆగస్టు 15వ తేదీ నుంచే అధికారికంగా ప్రారంభించాలని సీఎం స్పష్టం చేశారు.వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత మరియు కల్లు గీత కార్మికులందరికీ పూర్తి స్థాయిలో సంతృప్తి కరంగా పింఛన్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా, దివ్యాంగ పింఛన్‌దారులు మరణించిన సందర్భంలో, వారి భార్యలకు తక్షణమే పింఛన్ వర్తించేలా నిబంధ నలను సవరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, దరఖాస్తు చేసుకున్న వెంటనే పింఛన్ మంజూరు అయ్యేలా సాంకేతిక మార్పులు చేయాలని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో పాలనా యంత్రాంగాన్ని మరింత క్రియాశీలకం చేసేందుకు పరిపాలనా సంస్కరణలు అమలు చేస్తున్నారు. మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పనులను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతను ఎంపీడీఓలకు అప్పగించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయో లేదో పరిశీలించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.స్థానిక సంస్థల ప్రతినిధులను పాలనలో భాగస్వాములను చేసేందుకు ప్రతి 45 రోజులకు ఒకసారి విధిగా మండల పరిషత్ సాధారణ సమావేశాలను నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశాలకు సంబంధిత నియోజకవర్గాల ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలను గౌరవప్రదంగా ఆహ్వానించి, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించాలని ఆదేశించారు. ఈ నూతన సంక్షేమ నిర్ణయాలు తెలంగాణలోని పేద వర్గాల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది.

# కాంట్రాక్టర్లకు అండగా ఉంటాం

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**



నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, మాజీ వైస్ ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్‌గా ప్రజలకు సేవలు అందించిన బండారి శ్రీనివాస్ రెడ్డి అకాల మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. గురువారం నాడు హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లిన మంత్రి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి భార్య, కుమారుడు మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా తాను పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి కేవలం ఒక కాంట్రాక్టర్ మాత్రమే కాదని, ప్రజా జీవితంలో చురుగ్గా ఉంటూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. చిన్నచిన్న కాంట్రాక్టు పనులు, క్రషర్ నిర్వహణ ద్వారా దాదాపు 200 మందికి పైగా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని గుర్తుచేశారు. నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్‌గా ఉమ్మడి జిల్లాలో ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం స్థానిక ప్రజలకు, ఆయన కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సెంట్రల్ రోడ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పనులకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ. 685 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయని మంత్రి తెలిపారు. ఇందులో శ్రీనివాస్ రెడ్డికి కూడా రూ. 5.3 కోట్ల మేర బకాయిలు రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయించేందుకు తాను స్వయంగా కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి ప్రత్యేకంగా కృషి చేశానని వెల్లడించారు. ఈ మధ్యనే సదరు పెండింగ్ బిల్లులకు సంబంధించిన చెక్కులను కూడా విడుదల చేయించామని మంత్రి వివరించారు.శ్రీనివాస్ రెడ్డి కుటుంబం ఎదుర్కొంటున్న మైనింగ్ నోటీసుల అంశంపై మంత్రి తీవ్ర అభ్యంతరం మరియు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం రూ. 5 కోట్ల బకాయిలు ఉన్న వ్యక్తికి ఏకంగా రూ. 54 కోట్లు చెల్లించాలంటూ మైనింగ్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేయడం తీవ్రమైన తప్పిదమని మండిపడ్డారు. ఇది మైనింగ్ అధికారి చేసిన అనాలోచిత చర్య అని, ఇలాంటి దారుణమైన నోటీసుల వల్లే శ్రీనివాస్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురై చనిపోయారని ఆరోపించారు. క్రషర్ సమస్యలు, విద్యుత్ కనెక్షన్ రద్దు వంటి అంశాలపై తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు.రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న మైనింగ్ మరియు క్రషర్ సంబంధిత సమస్యలపై శుక్రవారం రోజున మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. శ్రీనివాస్ రెడ్డి మృతికి పరోక్షంగా కారణమైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తామన్నారు. బాధితుడి కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూసే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న కాంట్రాక్టర్లందరికీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధైర్యం చెప్పారు. ఎవరూ అధైర్యపడి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. బిల్లులు పెండింగ్‌లో ఉన్నా లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి లేదా కాంట్రాక్టర్ల అసోసియేషన్ ద్వారా సచివాలయానికి వచ్చి వినతులు అందజేయాలని సూచించారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి చిన్న కాంట్రాక్టర్ల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రావెల్, క్రషర్లు, మైనింగ్ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి తెలిపారు. మైనింగ్ రంగంలో కాంట్రాక్టర్లకు అసాధారణమైన నోటీసులు, వేధింపులు లేకుండా సరళమైన మరియు పారదర్శకమైన నూతన విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న కాంట్రాక్టర్లు ధైర్యంగా పనులు పూర్తి చేసేలా వాతావరణాన్ని కల్పిస్తామని, వారి హక్కులను కాపాడుతామని స్పష్టం చేశారు.శ్రీనివాస్ రెడ్డి లేని లోటును ఎవరూ భర్తీ చేయలేరని, అయితే ఆయన కుటుంబానికి ముఖ్యంగా ఆయన కుమారుడి భవిష్యత్తుకు తమ ప్రభుత్వం పూర్తి అభయం ఇస్తుందని మంత్రి వెంకట్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు, బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు డి.వి.ఎన్ రెడ్డి, ఎస్.ఎన్. రెడ్డి, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వసంత్ నాయక్, ఆల్ ఇండియా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టులపై ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలి



- జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలి: హరీశ్‌రావు
- తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- జీఆర్ఎంబీ అజెండాలో ప్రాజెక్టుల పునసమీక్షను వ్యతిరేకించాలని సూచన
- బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకో వడంలో ప్రభుత్వం విఫల మైందని ఆరోపణ
- సమ్మక్క–సారక్క ప్రాజెక్టును ఎందుకు వదులుకుంటున్నారో చెప్పాలని డిమాండ్
- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసా గించడం లేదని విమర్శ
- కేసీఆర్ హయాంలో తెలంగాణకు గోదావరి జలాల హక్కులు సాధించామని గుర్తు

**సిద్దిపేట, వెలుతురు, ఆగస్టు 6:**

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. జీఆర్ఎంబీ (గోదావరి నదీ యాజమాన్య బోర్డు) అజెండాలో తెలంగాణ ప్రాజెక్టుల పునఃసమీక్ష అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించాలని, అవసరమైతే జీఆర్ఎంబీ సమావేశాన్నే బహిష్కరించాలని సూచించారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా సిద్దిపేటలో ఆయన విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.సిద్దిపేట ప్రాంతంతో ఆచార్య జయశంకర్‌కు ప్రత్యేక అనుబంధం ఉందని హరీశ్‌రావు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి కేసీఆర్ పోరాటం, ప్రొఫెసర్ జయశంకర్ ఆరాటమే ప్రధాన కారణమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఏ రోజూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా వ్యవహరించలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లలో ఒక్క సాగునీటి ప్రాజెక్టుకూ కొత్తగా అనుమతులు తీసుకురాలేదని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 380 టీఎంసీల నీటి హక్కులు సాధించామని గుర్తు చేశారు. గతంలో జీఆర్ఎంబీ సమావేశాలు ఎన్నో జరిగినప్పటికీ తెలంగాణ ప్రాజెక్టులను రద్దు చేయడం లేదా పునఃసమీక్షించాలని ఎప్పుడూ అజెండాలో పెట్టలేదని చెప్పారు.

ఇప్పుడు అలాంటి ప్రతిపాదనలు రావడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని హరీశ్‌రావు ప్రశ్నించారు. సమ్మక్క–సారక్క ప్రాజెక్టుకు ఇప్పటికే 47 టీఎంసీల హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదని నిలదీశారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్–2కు సమ్మక్క–సారక్క ప్రాజెక్టు నీరు అవసరమని తెలిపారు.గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వం లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులు, సాగునీటి ప్రాజెక్టుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీ పడకుండా వ్యవహరించాలని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆగస్ట్ 15 నుంచి తెల్ల రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం.. హర్షం వ్యక్తం చేసిన మంత్రి జూపల్లి

- 1.05 కోట్ల నిరుపేదలకు రేషన్ కార్డులు.. చారిత్రాత్మక నిర్ణయమన్న జూపల్లి
- ఇచ్చిన హామీల అమలే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 6:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముహూర్తం ఖరారవడం పట్ల పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ.. ఆగస్టు 15న రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 1.05 కోట్ల మంది నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ బడుగుబలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు.తెల్ల రేషన్ కార్డుల పంపిణీ ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు.



## ముఖ్యమైన ప్రజా సమాచారం

### జనన – మరణ ధృవీకరణ పత్రాల నియమాలలో కీలక మార్పులు – 2026




**ప్రతి కుటుంబం • ప్రతి పౌరుడు • ప్రతి పత్రం కోసం**

జనన మరియు మరణ ధృవీకరణ పత్రాలు మన జీవితంలో అత్యంత చుబ్యమైన చట్టబద్ధమైన పత్రాలు. సమయానికి నమోదు చేసుకోవడం మీ హక్కులను కాపాడుతుంది మరియు అనేక ప్రభుత్వ సేవలకు ప్రవేశాన్ని కల్పిసుంది.

**1 — 21 రోజుల్లోగా నమోదు చేసుకోండి**

- ప్రతి జననం, మరణాన్ని జరిగిన 21 రోజుల్లోగా నమోదు చేయాలి.
- ఈ కాల వ్యవధిలో చేసిన నమోదు అత్యంత సులభమైన మరియు వేగవంతమైన ప్రక్రియ.

**2 — 21 రోజులు దాటిన తర్వాత**

- ఆలస్యంగా నమోదు చేస్తే రాష్ట్ర ప్రభుత్వ నియమాల ప్రకారం నిర్ధారించిన ఆలస్య రుసుము (Late Fee) చెల్లించాల్సి వచ్చు మరియు అదనపు పత్రాలు సమర్పించాల్సి రావచ్చు.

**3 — చాలా ఆలస్యంగా నమోదు చేసిన సందప్పంలో**

- ఒక సంవత్సరం దాటిన తర్వాత (లేదా మీ రాష్ట్ర నియమాల ప్రకారం నిర్ణయించిన కాల పరిమితి దాటినప్పుడు) నమోదు కోసం సంబధిత అధికారుల (మేజిస్టేట్/ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్/రెవెన్యూ అధికారి మొదలైనవి) అనుమతి తప్పనిసరి కావచ్చు.

కోన్ని రాష్ట్రాల్లో 2 సంవత్సరాల కంటే ఎక్కువ ఆలస్యమైత అడనపు నిబంధనలు ఉండవచ్చు. దయచేసి మీ రాష్ట్ర నిబంధనలను నిర్ధారించుకోండి.

**4 — అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచండి**

- ఆసుపత్రి జనన/మరణ రికార్డు
- ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రం
- చిరునామా రుజువు పత్రం
- తల్లిదండ్రులు/సంరక్షకుల వివరాలు (జననానికి)
- స్థానిక రిజిస్ట్రార్ కోకి ఇతర పత్రాలు


**5 — జనన ధృవీకరణ పత్రం – ఇప్పుడు ఒక కీలక గుర్తింపు పత్రం**

జననాలు మరియు మరణాల నమోదు (సవరణ) చట్టం, 2023 పరిధిలో వర్తించే వ్యక్తులకు, జనన ధృవీకరణ పత్రం అనేక ప్రభుత్వ సేవల్లో తేది మరియు జనన స్థల రుజువుగా ఉపయోగపడుతుంది:

పాఠశాల ప్రవేశం • ఆధార్ కార్డు • పాస్‌పోర్ట్ • డ్రైవింగ్ లైసెన్స్ • ఓటరు నమోదు • వివాహ నమోదు • ప్రభుత్వ ఉద్యోగం • ఇతర ప్రభుత్వ సేవలు

**సమయానికి నమోదు ఎందుకు ముఖ్య ము?**

- చట్టపరమైన వివాదాలను తప్పించుకోవచ్చు
- విద్యా మరియు ప్రభుత్వ సేవల్లో ఆలస్యాలు తగ్గుతాయి
- సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చు
- కుటుంబ హక్కులు సురక్షితంగా ఉంటాయి




**ప్రజలకు సలహా**

జననాలు లేదా మరణాల నమోదు ప్రక్రియను వాయిదా వేయకండి. వెంటనే మీ స్థానిక జనన మరియు మరణ నమోదు అధికారి ద్వారా లేదా సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం (CRS) ద్వారా పూర్తి చేయండి.

ఈ సమాచారం ప్రజా అవగాహన కోసం మాత్రమే. రాష్ట్రాలవారిగా నియమాలు మారవచ్చు. దయచేసి మీ స్థానిక రిజిస్ట్రార్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ లేదా రాష్ట్ర ప్రభుత్వన్ని సంప్రదించి సంబంధిత విధానాలను నిర్ధారించుకోండి.

మరిన్ని వివరాలకు స్కాన్ చేయండి

**దయచేసి ఈ సమాచారాన్ని మీ పరిచయ వర్గంలో పంచండి**

వైద్యులు, ఆసుపత్రులు, నర్సింగ్ హోములు, వృద్ధాశ్రమాలు మొదలైన వారికి కూడా పంచండి.

Ashwin Kumar, UFERWAS | 98491 94366

# ఢిల్లీ పార్టీల చేతిలో తెలంగాణ తల్లడిల్లుతోంది



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- భౌగోళిక తెలంగాణ వచ్చినా ఢిల్లీకి కప్పం కట్టే పరిస్థితి వచ్చిందని విమర్శ
- రాష్ట్ర ప్రయోజనాల కంటే ఢిల్లీ రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపణ
- కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల పంపులను ప్రభుత్వం ప్రారంభించడం లేదని విమర్శ
- నీరు అందుబాటులో ఉన్నా సాగునీటి ప్రాజెక్టులను వినియోగించడం లేదని వ్యాఖ్య

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 6:**

ప్రస్తుతం తెలంగాణ మళ్లీ ఢిల్లీ పార్టీల ప్రభావంలో చిక్కుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి భౌగోళిక తెలంగాణను సాధించుకున్నప్పటికీ, మళ్లీ దిల్లీకి కప్పం కట్టే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు.

రాష్ట్ర ప్రయోజనాల కంటే కేంద్రంలోని పార్టీల రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం దిల్లీపై ఆధారపడే విధానాన్ని అవలంబిస్తోందని అన్నారు. రాష్ట్రానికి అవసరమైన నిర్ణయాలను స్వతంత్రంగా తీసుకునే పరిస్థితి కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.

సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై కూడా ఆయన ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. రాష్ట్రంలో నీటి లభ్యత ఉన్నప్పటికీ కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పంపులను ప్రభుత్వం ప్రారంభించడం లేదని ఆరోపించారు. రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com